

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శుక్రవారం 18 జులై 2025




వివరాలు 2లో




### ఎస్వీయూ కోఆపరేటీవ్ స్టోర్ అంతా

# అయోమయం!

సభ్యత్వం లేని వారికి స్టోర్లో కీలక బాధ్యతలా...!

ఎమ్మెల్యే సిఫారసులతో కమిటీ వేసే ప్రయత్నం దారుణం

స్టోర్ సభ్యుల ఆగ్రహం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

ఎస్వీయూ కోఆపరేటీవ్ స్టోర్ను నిర్వీర్యం చేసే ప్రయత్నం జరుగుతోంది. ఇందులో భాగంగానే రాజకీయ రంగు పులుముతూ నిబంధనలకు విరుదంగా కొందరు వ్యవహరిస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 24వ తేదీన అప్పటి డిస్ట్రిక్ట్ కోఆపరేటీవ్ అధికారి ఆధ్వర్యంలో ఎస్వీయూ కోఆపరేటీవ్ స్టోర్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. సభ్యులంతా ఏకగ్రీవంగా స్టోరికి ఎన్నికలు జరపాలని నిర్ణయించారు. ఎన్నికలలో గెలవలేమని భావించిన కొందరు సభ్యులు పక్కా ప్లాన్ వేశారు. స్థానిక ఎమ్మెల్యేని ఆశ్రయించి తమకే స్టోర్ పగ్గాలు కావాలని ఎన్నికలను నిర్వహించకుండా త్రి సభ్య కమిటీ పేరుతో స్టోరన్ను నడిపేందుకు పన్నాగం వేశారు.

**సభ్యత్వం లేని వారికి కీలక బాధ్యతలా..**

ఉద్యోగుల సౌకర్యార్థం ఉన్నత లక్ష్యాలతో ఏర్పాటు చేసిన వర్సిటీ కోఆపరేటీవ్ స్టోర్పై కొందరు కన్నేశారు. సుమారు ఇప్పటికే రూ. కోటికిపైగా ఆర్థిక లావాదేవీలు నడుస్తున్న స్టోర్ను నిలువునా దోచుకునే ప్రణాళికతో పావులు కదుపుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే సహాయ సహకారంతో కమిటీ పేరుతో స్టోర్ పగ్గాలు చేపట్టేందుకు అర్హత, సభ్యత్వం లేని ఒక టైమ్స్కేల్ ఉద్యోగి, మరో తాత్కాలిక ఉద్యోగి, ఒక శాశ్వత ఉద్యోగిని నియమించుకునేందుకు పన్నాగం పన్నారు. వాస్తవంగా స్టోర్లో సభ్యత్వం లేని వ్యక్తి ఎన్ని కలలో పోటీ చేసేందుకు, స్టోర్లో అడుగుపెట్టేందుకు అనర్హుడు. కానీ నిబంధనలను బేకాతరు చేస్తూ పావులు కదుపుతున్నారు.



## మా మొర ఆలకించండి సార్..

పాఠశాల కోసం డీఈఓ కార్యాలయం వద్ద పడి కాపులు

డీఈవోకు వెడం గ్రామస్తులు విజ్ఞప్తి

వివరాలు 2లో







# పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** నగరంలో పారిశుద్ధ్యం , నీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్ సిబ్బందికి దిశ నిర్దేశం చేశారు. గురువారం ఉదయం కమిషనర్ నగరంలోని వీరభద్ర కాలనీ, తేనెబండ రోడ్డు, నీవానది పరిసర ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. వర్షాల నేపథ్యంలో కాలువల్లో వ్యర్థాలు ఎప్పటికప్పుడు తొలగించి నీటి ప్రవాహానికి అడ్డు లేకుండా చూడాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వీరభద్ర కాలనీలో నీటి సరఫరాపై స్థానికులతో మాట్లాడి ఆరా తీశారు. నీటి సరఫరా సక్రమంగా జరుగుతోందా? ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా చేస్తున్నారా అని స్థానికులతో మాట్లాడి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. పి లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.క్రమం తప్పకుండా ట్యాంకులను శుభ్రం చేయండి నీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం తేనెబండ గంగాకాలనీలోని ఈఎల్ఎస్ఆర్ ట్యాంకును తనిఖీ చేశారు. ట్యాంకు లోపల భాగంలో శుభ్రం చేసిన తీరును పరిశీలించారు. క్లోరినేషన్ ప్రక్రియ పక్కాగా చేపట్టాలన్నారు. ట్యాంకు పరిసరాలు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అనంతరం స్థానికంగా మరమ్మతులకు గురైన బోరు మోటారును పరిశీలించి సత్వరం రిపేరు చేయించాలని అధికారులను ఆదేశించారు. డీఈ శ్రావణి, ఏఈ లోకేష్ కమిషనర్ వెంట ఉన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో
# మరోసారి మెరిసిన తిరుపతి నగరపాలక సంస్థ

**– రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న మేయర్, కమిషనర్**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఏటా ప్రతిష్టాత్మకంగా అందించే స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుకు తిరుపతి నగరపాలక సంస్థ ఎంపికయ్యింది. గురువారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో కేంద్ర హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ, ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ లతో కలిసి తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య లు అవార్డును అందుకున్నారు. మూడు లక్షల జనాభా కేటగిరీలో తిరుపతి నగర నగరపాలక సంస్థ సూపర్ స్వచ్ఛ లీగ్ ను కైవసం చేసుకుంది. పరిశుభ్రమైన పరిసరాల ద్వారా ఆరోగ్యకర సమాజం సాధించే లక్ష్యంతో ప్రధాని మోదీ రూపొందించిన స్వచ్ఛ భారత్ విప్లవం కొనసాగుతోంది. ఏటా స్వచ్ఛ సర్వేక్షణ్ పేరుతో అవార్డులను ప్రకటిస్తూ మున్సిపాలిటీలను, కార్పొరేషన్లను ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ అవార్డుకు ఎంపిక కావడం పట్ల మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్యతో పాటు పలువురు నగర ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. మేయర్, కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థలోని అధికారుల నుండి కింది స్థాయి సిబ్బంది, నగర ప్రజలతో పాటు ప్రజా ప్రతినిధుల సహకారంతోనే ఈ అవార్డు సాధించగలిగామని అన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించగలుగుతామని ధీమా వారు వ్యక్తం చేశారు.

## శ్రీకాళహస్తిలో
## డొక్కా సీతమ్మ అన్నదానం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ లో పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 53 వవారం శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమంను పవన్ కళ్యాణ్ ఆశయాలు కృషి కోసం పనిచేసే జనసేన నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమ నిర్వాహకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్, మహేష్, గంధం శ్రీను,మనీ, నవీన్, రమేష్ బాబు, ముని చంద్ర, యాసిన్ భాష, చందు, ప్రభాకర్, రాజా,ముని కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మా మొర ఆలకించండి సార్..





**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** మా మొరను ఆలకించి మా బిడ్డల చదువులకు ఆటంకం లేకుండా వారి ఉన్నత భవిష్యత్తుకు అండగా నిలవాలని వెదం గ్రామ ప్రజలు కలెక్టర్, డీఈఓ కు విజ్ఞప్తి చేశారు. పలుదాపాలుగా జిల్లా కలెక్టర్ ను కలిసిన తమ పిల్లలపై సానుకూలత చూపలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తి మండలం యర్రగుడిపాడు, వెదం గ్రామాల ప్రజల అవస్థలు వర్ణనాతీతం. తమ గ్రామాలలో వందల ఏళ్లుగా ఉన్న పాఠశాలలను నాలుగు కిలోమీటర్ల సుదూర ప్రాంతంలోని చిన్నమిట్ట కండ్రిగతో పాటు మరో ప్రాంతంలోని స్కూల్లో విలీనం చేశారు. ఆగ్రహించిన గ్రామస్తులు పలు మార్లు కలెక్టర్ ను విద్యాశాఖాధికారులను కలిసి విన్నవించారు. స్పందన లేకపోవడంతో ఆ గ్రామాలకు చెందిన సుమారు 50మంది మహిళలు, పెద్దలు, పురుషులు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వద్దకు విచ్చేశారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు అధికారి కోసం వేచి చూస్తూ కార్యాలయం వద్ద పడికాపులు కాశారు. వెదం గ్రామానికి చెందిన సోమ శేఖర్, మురళి నాయుడు మాట్లాడుతూ మండల విద్యా శాఖ అధికారికి తాము ఎన్ని సార్లు కలిసి తమ గోడును వెళ్ళబోతున్న ఇక్కడ సరైన వసతులు లేవని మాట దాటివేస్తున్నారని మండిపడ్డారు. దీంతో చేసేది ఏమీ లేక తమ ఆవేదనను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. అలాగే జిల్లా విద్యాశాఖ అధికారికి తమ పిల్లల బాధలను తెలియజేశామని చెప్పుకొచ్చారు. వంద ఏళ్లపాటు మా గ్రామాలలో ఉన్న పాఠశాలలను సుదూర ప్రాంతాలకు తరలించేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. 2, 3, 4 చదువుతున్న పిల్లలు 4కి.మీ అటవీ ప్రాంత నుంచి స్కూల్ కు చేరుకోవాల్సి ఉందని బాధపడ్డారు. ప్రస్తుతం మా గ్రామంలో నాడు నేడు పథకం కింద నూతన భవనాలు ఉన్నా మౌళిక సదుపాయాలు సరిగా లేవని విలీనం చేశామంటూ ఎంఈఓ చెప్పడం దౌర్భాగ్యమన్నారు. తక్షణం తమ గ్రామంలోని పాఠశాలలను విలీన ప్రక్రియ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఈఓకు వినతి పత్రం ఇచ్చి వెనుదిరిగారు.

## ఎస్వీయూ కోఆపరేటివ్ స్టోర్ అంతా అయోమయం

మొదటిపేజీ తరువాయి

## స్తంభించిన స్టోర్ లావాదేవీలు

ఇప్పటి వరకు ప్రభుత్వం ఎస్వీయూ స్టోర్ కు పర్సనల్ ఇంచార్జిని నియమించకపోవడం దారుణమని సభ్యులు వాపోతున్నారు. దీంతో స్టోర్లో లావాదేవీలు స్తంభించిపోయాయని, ప్రస్తుత పనిచేస్తున్న ఉద్యోగులకు కనీసం వేతనాలు సైతం చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో పాటు గ్యాస్ ఏజెన్సీలకు సైతం బిల్లులు చెల్లించకపోవడంతో గ్యాస్ సరఫరాపై ప్రభావం చూపే దయనీయ పరిస్థితి నెలకొంది. ఎస్వీయూ స్టోర్లో జరిగే వ్యవహారాలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని స్టోర్ సభ్యులు విన్నవించుకుంటున్నారు.

## మహాభారతం ఆలయ ధర్మకర్త
# మునిరత్నం రెడ్డి మృతి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం మండలం పచ్చికాపలం శ్రీకృష్ణ ద్రౌపది సమేత ధర్మరాజుల మహాభారతం ఆలయ ధర్మకర్త డాక్టర్ ఎన్ ముని రత్నం రెడ్డి (80) గురువారం ఉదయం మృతి చెందారు. డాక్టర్ ఎన్ ముని రత్నం రెడ్డి మహాభారతం ఆలయ ధర్మకర్తగా, పచ్చికాపలం మాజీ సర్పంచ్ గా, డాక్టర్ గా పేదలకు వైద్యం అందించి మంచి పేరును గడించారు. వైసిపి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు , వెదురుకుప్పం ఎంపీటీసీ సభ్యురాలు ఎన్ రాధికాకు పితృ యోగం కలిగినట్లు అయింది. దహన క్రియలు పచ్చికాపలంలో శుక్రవారం మధ్యాహ్నం జరగనున్నట్లు కుటుంబీకులు తెలిపారు.

# ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నది కమ్యూనిస్టులే

**-సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** స్వాతంత్ర పోరాటం నుండి నేటి వరకు ప్రజా సమస్యలుపై నిరంతరం పోరాటాలు చేస్తున్నది కమ్యూనిస్టు పార్టీలే అని తిరుపతి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి తెలిపారు. గురువారం శ్రీకాళహస్తి సిపిఐ నగర మహాసభ ఆర్టీసీ బస్టాండ్ నుండి ర్యాలీగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అంబేద్కర్ భవన్ లోకి చేరుకున్నారు. మహాసభకు గోపి అధ్యక్షతన జరిగింది. సమావేశం ప్రారంభానికి ముందు ఇటీవల మృతి చెందిన వారికి సంతాప తీర్మానం ప్రవేశ పెట్టగా సమావేశం రెండు నిమిషాలు పాటు మౌనం వహించింది. ఈ సమావేశనకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ సిపిఐ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జరుగుతున్న మహాసభలకు ప్రాధాన్యత కాదుకున్నది అన్నారు. ఈ నేపథ్యంలో శాఖ మహాసభల నుండి రాష్ట్ర, జాతీయ మహాసభల వరకు ఘనంగా నిర్వహించాలని సూచించారు. నాడు ప్రతి రైతుకు భూమి ఇవ్వాలని అని భూ పోరాటాలు నడిపిన చరిత్ర కమ్యూనిస్టులదే అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణాల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించడం జరిగింది అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తాను అని అధికారం లోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ఇచ్చిన హామీలు అమలు చేయడం లో పూర్తి స్థాయిలో నిలబెట్టు కోలేదని యువకులకు నిరుద్యోగ భృతి, మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం హామీలు ఇంత వరకు అమలు చేయలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఏమి చెప్పినా బాబు తల ఊపడం తప్ప కేంద్రం తీసుకునే తప్పుడు నిర్ణయాలును వ్యతిరేకించడం లేదన్నారు . కేంద్ర ప్రభుత్వం ధరలు నియంత్రించడం లో ఘోరంగా విఫలమైందన్నారు ఎన్నికల ముందు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఉపన్యాసాలు ఇస్తున్నారే కానీ కొత్త ఉద్యోగాలు ఇవ్వడం లేదన్నారు . గవర్నర్ ల వ్యవస్థ తో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. స్వతంత్ర వ్యవస్థలను కేంద్రం తన గుప్పిట్లో పెట్టుకుని రాజ్యాంగాన్ని అపహాస్యం పాలు చేస్తున్నారని అన్నారు. తిరుపతి జిల్లా సీపీఐ 2 వ మహాసభలు విజయవంతానికి ప్రతి నాయకులు పోటీ పడి పనిచేయాలని సూచించారు. ఈ మహాసభలు సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ ప్రతిష్టలు పెంచే విధంగా సూళ్లూరుపేట పట్టణం లో మహాసభలు నిర్వహణకు అందరూ సహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాళహస్తి నియోజకవర్గం కార్యదర్శి జనమాల గురవయ్య. రూరల్ మండల కార్యదర్శి ఎం శివకుమార్. నగర కార్యదర్శి గోపి. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు చారులత. ఏఐటీయూసీ నియోజకవర్గం కార్యదర్శి మల్లికార్జున్. చందు. భాష తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యంపై కేసు నమోదు !

**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** వివాహిత అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు. ఆయన కథ మేరకు... మండలంలోని పంచాయతీ కేంద్రం లదిగం కు చెందిన రమేష్ భార్య నాగలక్ష్మి 28 ఈనెల 14 నుంచి ఇంటి నుంచి కనిపించకుండా పోయింది. బంధువులు స్నేహితుల వద్ద వెతికిన ఫలితం లేకపోవడంతో ఆమె భర్త రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు. కాగా నాగలక్ష్మి పుంగనూరు మండలం నక్కబండకు వెళ్లి అక్కడి నుంచి తప్పిపోయినట్లు తెలుస్తోందని ఆయన వివరించారు.

## బూత్ లెవెల్ అధికారులతో తాసిల్దార్ సమావేశం

**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** 121 – సూళ్లూరుపేట(ఎస్ సి) అసెంబ్లీ నియోజకవర్గంలో సూళ్లూరుపేట రూరల్ బూత్ లెవెల్ అధికారులతో సూళ్లూరుపేట ఎంపీడీవో ఆఫీస్ మీటింగ్ హాల్ నందు ట్రైనింగ్ ప్రోగ్రామ్ సూళ్లూరుపేట తహసీల్దార్ పి గోపీనాథ్ రెడ్డి అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నందు బూత్ లెవెల్ ఆఫీసర్లకు వారి యొక్క విధులు మరియు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నందు చేయవలసిన హౌస్ టు హౌస్ సర్వే సంబంధించిన వివరాలను తాసిల్దార్ అధికారులకు తగు సచనలు ఇచ్చారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

# ఐఓసీఎల్ గ్యాస్ స్టోరేజ్ కేంద్రానికి తిరుమలలో భూమిపూజ

**తిరుమల, మేజర్ న్యూస్:** టీటీడీ భవిష్యత్ అవసరాల నిమిత్తం తిరుమలలోని ఔటర్ రింగ్ రోడ్డులో 45 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గ్యాస్ స్టోరేజ్ కేంద్ర నిర్మాణానికి బుధవారం టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, గత రెండు దశాబ్దాలుగా ఐఓసీఎల్ సంస్థ ఎల్పీజీని టీటీడీకి నిరంతరాయంగా సరఫరా చేస్తోందని, ఇకపై 30 సంవత్సరాల పాటు ఎల్పీజీ సరఫరాకు టీటీడీ-ఐఓసీఎల్ ఒప్పందం కుదిరిందని తెలిపారు. 8.13 కోట్ల వ్యయంతో 1.86 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్లాంట్‌ను టీటీడీ-ఐఓసీఎల్ సంయుక్తంగా ఆరు నెలల్లో పూర్తి చేస్తామని చెప్పారు. ఈ గ్యాస్‌ను లడ్డూ ప్రసాదాలు, అన్నప్రసాదాల తయారీకి వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుల వల్ల టీటీడీకి సంవత్సరానికి రూ.1.5 కోట్ల ఆదా జరుగుతుందని పేర్కొన్నారు.ఐఓసీఎల్ మార్కెటింగ్ డైరెక్టర్ వి.సతీష్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటికే తిరుమల డంపింగ్ యార్డు వద్ద రూ.12.05 కోట్ల వ్యయంతో బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రతి రోజు వచ్చే 55 టన్నుల తడి వ్యర్థాలలో 40 టన్నులు ఐఓసిఎల్ ప్లాంటుకు తరలించి రోజుకు 1000 కేజీల బయో గ్యాస్‌ను ఉత్పత్తి చేయనున్నామని తెలియజేశారు.ఈ ప్లాంట్‌లో 45 మెట్రిక్ టన్నుల మౌండెడ్ స్టోరేజ్ వెసల్స్, 1500 కిలోల వేపరైజర్, అగ్నిమాపక యంత్రాంగం, స్ప్రింక్లర్ వ్యవస్థ, రెండు వాటర్ ట్యాంకులు, డీజిల్ జనరేటర్ సెట్, రిమోట్ ఆపరేటింగ్ వాల్వులు, గ్యాస్ లీకేజ్ అలారం, ట్యాంక్ లారీ డికాంటేషన్ వ్యవస్థ, సీసీటీవీ, జీఎంఎస్, టీఎఫ్ఎంఎస్, ఐఎల్ఎస్‌డీ వంటి అత్యాధునిక భద్రతా పరికరాలు ఏర్పాటు చేయనున్నారు.ఈ కార్యక్రమంలో టీటీడీ సీఈ సత్య నారాయణ, ఈఈలు సుబ్రహ్మణ్యం సుధాకర్, డీఈ చంద్రశేఖర్, ఇతర టీటీడీ, ఐఓసీఎల్ అధికారులు పాల్గొన్నారు.





## గోపాల్ అన్న పాలనలో ఏర్పేడు మండలం అభివృద్ధి

### - ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

**ఏర్పేడు మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఏర్పేడు మండలం కందాడు పంచాయతి సదాశివపురం గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమములో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచి, ఏడాది కాలంలో తెలుగుదేశం పార్టీ చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి గ్రామ ప్రజలకు వివరించి రాష్ట్ర అభివృద్ధి ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని గ్రామ ప్రజలకు ఎమ్మెల్యే బొజ్జలు సుధీర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు, పేరం ధనంజయులు నాయుడు ,పున్నారావు, మోహన్ నాయుడు, పాపిరెడ్డి ,శివశంకర్ రెడ్డి, సూరి నాయుడు, బాబునాయుడు, రవి నాయుడు, సుబ్రహ్మణ్యం యూనిట్) గుణయాదవ్ ,రాచేతి సుబ్రహ్మణ్యం, చంద్ర రెడ్డి, మునెయ్య, డాక్టర్ మునెయ్య, బాలాజీ , అశ్వద్ధామ, బాబు నాయుడు, జయప్రకాష్ నారాయణ, ఉమా శంకర్, బుల్లయ్య, మనోజ్ కుమార్ రాజగోపాల్, తేజ, సత్యం, నరేంద్ర, మాధవయ్య, మోహన్ క్రిష్ణ ,త్యగరాజు ,బి మునిరాజ యాదవ్ గౌరి ఎంపీటీసీ. చలపతి, క్రిష్ణప్ప మొదలియార్, సీతాపతి ఆచారి, గణేష్ నాయుడు, హరి, రాంభత్తయ్య, బాలకృష్ణ, కృష్ణవేణి , హంస, రవి, జి సుబ్బు యాదవ్ , ఎస్ అంకయ్య, ప్రసాద్ నాయుడు, సుధాకర్ నాయుడు, మనోహర్ నాయుడు, చంగలరాయులు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, కందాడు పంచాయతి టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పి. యుగంధర్ రెడ్డి

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** వరదయ్యపాలెం మండలంలోని కంభకం పంచాయతీ బూత్ నెంబర్ 67,68 లలో బూత్ ఇంచార్జి మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు తెలుగుదేశం కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు. గ్రాములో 30% మంకి ఇల్లు కావాలి అని వినవించగా ఇరువురికి తల్లికి వందనం, కొత్త జంటలకు రేషన్ కార్డు, 3 పెన్షన్, 1 గ్యాస్ సిలిండర్ డబ్బు, పలువురు ఓటు కార్డు ఇంకా రాలేదు ఎపుడు కొత్తవి చేస్తారు అని కోరగా అని అర్హతలు ఉండి ఒకవేళ రాలేదు అంటే స్వయన నేనే సంభంంచిన అధికారి యందుకు మీసమక్షంలో పాల్గోని వీలైనత తొరగా సమస్య పరిష్కారం కొరకు, అందుకు చేయవలసిన కార్యాచరణ చేస్తాను అని హామీ ఇచ్చారు, తథానంతరం గ్రామానికి విచ్చేసిన లోక ఫౌండేషన్ దసజిలను తమరి ఒనెస్ ట్రస్ట్ ద్వారా గ్రామానికి మరింత వనే తెస్తున్న మీకు ప్రభుత్వం మరియు కూటమి పార్టీ తరపున ఎటువంటి



సహాయం కావాలి అనేనా నిత్యం అందుభాటులో ఉంటాం అని తెలియచేయడం జరిగింది. పై కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవి రెడ్డి, యూనిట్ ఇంచార్జి సురేష్ రెడ్డి, పల్లి భరత్ కుమార్, ఐటీడీపి శంకర్ తో పాటుగా గ్రామలోని నాయకులు పాల్గొన్నారు.

## ఓటరు హెల్ప్ లైన్ యాప్ పై అవగాహన కల్పించండి

### బిఎల్వోల శిక్షణ కార్యక్రమంలో తహసిల్దార్ రాజశేఖర్



**సత్యవేడు, మేజర్ న్యూస్:** ఎన్నికల సంఘంతీసుకొచ్చిన ఓటరు హెల్ప్ లైన్ యాప్ పై ప్రజలకు అవగాహన క్పంచాలని తిరుపతి జిల్లా సత్యవేడు తహసిల్దార్ రాజశేఖర్ ఆదేశించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో భారత్ అంతర్జాతీయ ప్రజాస్వామ్య సంస్థ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏడవ బ్యాచ్ బిఎల్ఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ రాజశేఖర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో ఖచ్చితత్వంతో కూడిన సమాచారం ఉండేలా సరి చేయాల్సిన బాధ్యత బిఎల్ఓలపై ఉందన్నారు.క్షేత్రస్థాయిలో పరిశీంచి మృతి చెందిన ఓటర్లతో పాటు నకిలీ ఓటర్లను కూడా గుర్తించి తొలగించాలన్నారు.దీంతో పాటు ఇంటింటి సర్వే ద్వారా వయసు 18 సంవత్సరాలు పూర్తయిన వారిని గుర్తించి ఫామ్ 6 ద్వారా ఓటర్లుగా నమోదు చేయించాలన్నారు.అలాగే సరైన ఆధారాలతో ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు కూడా చేసుకోవచ్చని అన్నారు.పైగా ఒక పోలింగ్ కేంద్రం నుంచి మరొక పోలింగ్ కేంద్రానికి ఓటును బదిలీ చేసుకోవచ్చని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డిటి త్యాగరాజు, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ సురేష్,ఎలక్షన్ డేటా ఎంట్రీ ఆపరేటర్ మాధురి,మండలంలోని 50 మంది బిఎల్వోలు పాల్గొన్నారు.

## ఏఎంసీ చైర్మన్ గా సమీపతి యాదవ్!



**పుంగనూరు మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలోని ఏ ఎం సి మార్కెట్ కమిటీ చైర్మన్ గా టిడిపి సీనియర్ నాయకులు సమితి యాదవ్ ను నియమించినందుకు టిడిపి నాయకులు కార్యకర్తలు ఆయనకు అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా సమీపతి యాదవ్ మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి తనకు ఈ అవకాశం రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్క టిడిపి నాయకుడికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు.

# ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలోనే సుపరిపాలన..!

ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తాం..!

సీఎం చంద్రబాబుతోనే అభివృద్ధి,సంక్షేమం సాధ్యం..!

ఎన్నికల హామీలను ప్రతి ఒకటి అమలు చేస్తున్నాం..

వచ్చే నాలుగేళ్లలో మరింత అభివృద్ధి,సంక్షేమం..

సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే నెలవల డా.విజయశ్రీ..



**నాయుడుపేట, మేజర్ న్యూస్** ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమంసుపరిపాలన సాధ్యమని,సులూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు..గురువారం తిరుపతి జిల్లా నాయుడుపేట మండలంలోని మేనకూరు, భీమవరం,ద్వారకాపురం,మాబాక, తిమ్మాజి కండ్రిగ,వద్దిగుంట కండ్రిగ, గ్రామాల పంచాయతీలలో ఏడాది కావడంతో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేసి ఎమ్మెల్యే విజయ శ్రీ ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ శ్రీ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా మొదటి ఏడాదిలో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల కోసం చేపట్టిన పలు సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది..రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను,తల్లికి వందనం,ఏడాదికి మూడు సిలిండర్లు,ఎన్టీఆర్ భరోసా,సామాజిక పెన్షన్లు, వికలాంగులకు,కిడ్నీ వ్యాధిగ్రస్తులకు, క్రమం తప్పకుండా1వ తేదీ సచివాలయం సిబ్బంది తెల్లవారుజామున ఇంటి వద్దకు వెళ్లి అందజేస్తున్నామని అన్నారు..గత ప్రభుత్వంలో అన్న క్యాంటీన్ ను మూసివేయడం జరిగిందని అన్నారు.మన కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అన్నా క్యాంటీన్ ప్రారంభించి 5రూపాయలకే పేద ప్రజలకు కడుపునిండా భోజనం పెట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనతో ప్రతి కుటుంబంలో ప్రతి బిడ్డ చదువుకోవాలని అన్నారు. ఆగస్టు 15వ తేదీన జిల్లాలో మహిళలు తిరిగె దుకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నారని అన్నారు.. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం.లి మాట్లాడుతూ మేనకూరు నుండి భీమవరం వరకు 1కోటి రూపాయల నిధులతో తారు రోడ్డు నిర్మాణం చేపట్టి,భీమవరంలో ఉన్న స్మశాన వాటికకు వెళ్లేందుకు సిసీ రోడ్డు నిర్మాణానికి 50 లక్షల రూపాయలు నిధులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. నా కుమార్తె నెలవల విజయశ్రీనీ ఆశీర్వదించి తోడుగా నీడగా అండగా మీరు నిలవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మండల అధ్యక్షులు సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,నాయుడుపేట మండల జడ్పిటిసి కట్టా జ్యోతి రెడ్డి,మాజీ జెడ్పిటిసి శ్రీరాంప్రసాద్,మేనకూరు ఎంపీటీసీ చెన్నకేశవులు,కట్ట రమణారెడ్డి, తిరుపతి జిల్లా కార్యదర్శి మొండెం బాబు,పెల్లకూరు మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య,టిడిపి సీనియర్ యువ నాయకులు గాలి రాజేష్ నాయుడు,పార్థ సారథి,గుడ్లూరు ప్రభాకర్ నాయుడు, మహిళా నాయకులు కన్నెమ్మ,హైమావతి,తిమ్మాజీ కండ్రిగ మాజీ సర్పంచ్ పల్లేటి రమణయ్య,గుడ్లూరు ప్రసాద్ నాయుడు,భీమవరం గోను బాబు,మేనకూరు నల్లు కసూరయ్య, బందిలి లక్ష్మి ,అధికారులు తహసిల్దార్ రాజేంద్ర,ఎంఈఓ మునిరత్నం-2,అగ్రికల్చర్ ఏఈ గణేష్, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, రూరల్ విద్యుత్ ఏఈ హరికృష్ణ, పోలీస్ అధికారులు అర్బన్ సిఐ బాబి,పోలీస్ సిబ్బంది,టిడిపి కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు..



# స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు తిరుపతి ప్రజలకు అంకితం

## - మేయర్ డాక్టర్ శిరీష



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** సహచర కార్పొరేటర్లకు, కమిషనర్ నేతృత్వం లోని అధికారులు , సిబ్బందికి అభినందనలు భారత ప్రభుత్వం ప్రతి ఏటా నగర పాలక సంస్థలకు ఇచ్చే ప్రతిష్టాత్మక అవార్డు “స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు” ను తిరుపతి నగర ప్రజల తరపున అందుకునే అరుదైన గౌరవం దక్కినందుకు గర్వంగా ఉందని తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష ఒక ప్రకటనలో తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుకు తిరుపతి నగరం ఎంపిక అయిన నేపథ్యంలో న్యూఢిల్లీలోని విద్యా భవన్ లో భారత రాష్టపతి చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, నగరపాలక సంస్థ కమీషనర్ మౌర్య తో కలిపి తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డా శిరీష అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా మేయర్ తన స్పందన తెలియజేశారు. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుకు తిరుపతి నగరం ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని ఈ అవార్డును తిరుపతి నగర ప్రజలకు అంకితం ఇస్తున్నామని తెలిపారు. నాతోటి కార్పొరేటర్లు , కమిషనర్ నాయకత్వంలో అధికారులు సిబ్బంది అవిరాల కృషి ఫలితమే ఈ అవార్డు అని మేయర్ తెలుపుతూ ఈ ప్రయత్నంలో తిరుపతి నగర ప్రజలు అందించిన సహకారం మరువలేను అన్నారు. రాజకీయాలతో సంబంధం లేని ఒక సాధారణ కుటుంబం కు చెందిన నేను ఈ రోజు దేశ రాష్టపతి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం గర్వంగా ఉందని అన్నారు. ఇలాంటి అరుదైన గౌరవం పొందగలిగాను అంటే అది మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి మహిళలకు , బలహీన వర్గాల వారి కి రాజకీయాలలో ఇచ్చిన ప్రాదాన్యత మాజీ శాసన సభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి నన్ను మేయర్ గా చేయడంతోనే సాధ్యం అయినదని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీవారి పాదాల చెంత నెలకొన్న తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం మన అందరి బాధ్యత.. అలాంటి కృషి మనం చేస్తున్నాం కాబట్టే 2020 - 24 కు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుకు తిరుపతి నగరం ఎంపిక అయినదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఈ ప్రోత్సాహంతో మరింత పట్టుదలతో తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజల ఆరోగ్యం శ్రీవారి భక్తుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం జరుగుతుందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం. 2020 నుంచి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా నేడు ఈ అవార్డుకు తిరుపతి నగరం ఎంపిక కావడం జరిగిందని 24 లో రాష్ట ప్రభుత్వం మారినా రాజకీయ ప్రభావం నగరపాలక సంస్థ మీద పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని నగర పరిశుభ్రతను , అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నామని అదే తరహాలో రాబోవు రోజుల్లో కూడా వివాదాలకు అతీతంగా నగరపాలక సంస్థ ను నడిపి ప్రయత్నం మేయర్ గా నావంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు.. నగర అభివృద్ధికి ఎప్పటి లాగే నగర పాలక సంస్థ కు టిటిడి, తిరుపతి ఎంపీ గురుమూర్తి , ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సలహాలు, సహాయం తీసుకుని తిరుపతి నగర అభివృద్ధిని ముందుకు తీసుకుని వెళతామని ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ శిరీష తెలిపారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని ఆర్టీసీ మెకానిక్ మృతి



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** ద్విచక్ర వాహనం ఢీకొని ఆర్టీసీ మెకానిక్ మృతి చెందిన సంఘటన రొంపిచెర్ల మండలం, బొమ్మయ్య గారి పల్లి గ్రామపంచాయతీ, ఫజులుపేటలో చోటు చేసుకుంది. ఫజులు పేట చెందిన ఆర్టీసీ మెకానిక్ మోహన్ బాబు పీలేరు ఆర్టీసీ డిపోలో మెకానిక్ గా పనిచేస్తున్నాడు. రొంపిచెర్ల బస్టాండ్ కు రాత్రి 10 గంటలకు వెళ్ళి తిరిగి పోలీస్ స్టేషన్ కు ఎదురుగా ఉన్న ఇంటికి రోడ్డు మీద నడిచి వెళుతుండగా నగిరి దళితవాడకి చెందిన యువకుడు నూతన్ కుమార్ ద్విచక్ర వాహనంతో ఢీకొన్నా రు. ఈ ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన డ్రైవర్ ను చికిత్స కోసం పీలేరు ప్రభుత్వాసుపత్రికి 108 ద్వారా తరలించారు. అక్కడ వైద్యులు పరిశీలించి, మెరుగైన వైద్యం కోసం తిరుపతి ప్రయివేటు తీసుకెళ్లాలని సూచించారు. అక్కడ చికిత్స పొందుతూ మోహన్ బాబు మృతి చెందారు. మృతుని అన్న కుమారుడు సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సూర్యనారాయణ తెలిపారు.

# పి 4 మార్గదర్శిలను వెంటనే రిజిస్ట్రార్ చేయాలి : చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్

- ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా ప్రతి గ్రామంలో ఈ నెల 19వ తేదీన 3 వ శని వారం కార్యక్రమాలు జరగాలి
- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలి



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** పి4 క్రింద పేదలను దత్తత తీసుకునేందుకు మార్గదర్శిలను గుర్తించి వెంటనే రిజిస్టర్ చేయించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కార్యక్రమం ద్వారా నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో,ఎంపీడీఓ లతో, మున్సిపల్ కమిషనర్లతో పి -4 , స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర , సీజనల్ వ్యాధులు తదితర అంశాల పై వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి పలు సూచనలను జారీ చేసారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ఈనెల 19వ తేదీనస్వర్ణాంధ్ర , స్వచ్ఛాంధ్ర లో భాగంగా 3 వ శనివారం ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతమొందిద్దాం అనే నినాదం తో కార్యక్రమాలు చేయాలనీ ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ప్రతి గ్రామం లో, వార్డు లలో, మండల స్థాయి లో 3 వ శనివారం కార్యక్రమాలునిర్వహించాలని, సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమాలను పర్యవేక్షించాలని తెలిపారు. మున్సిపల్ కమీషనర్లు అందుకు తగ్గ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాన్ని ఒక నెలపాటు నిర్వహించాలని డిపిఓను ఆదేశించారు. మండల స్థాయిలో 100 మొక్కలను నాటాలని సూచించారు. ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాల పై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. స్వయం సహాయక సంఘాల సమావేశంలో పాల్గొనే మహిళలకు ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలను, ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయం పై అవగాహన పెంచాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్లాస్టిక్ వాడకాలను తగ్గించాలని తెలిపారు. జిల్లాలో వర్షాలు అధికంగా కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడా పైప్ లైన్ లీకేజీ లు లేకుండా చూడాలని, నీటి కాలుష్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా నీటి నిల్వలు లేకుండా చూడాలని, క్లోరిన్ , బ్లీచింగ్ స్ప్రే చేసి పారిశుధ్యం మెరుగ్గా ఉండేలా చూడాలని సూచించారు. జిల్లా పంచాయతి అధికారి, డి.ఎం.హెచ్.ఓ, ఆర్.డబ్ల్యు ఎస్.ఈ , జిల్లా పరిషత్ సిఈఓ లు వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని, ఎటువంటి సంఘటన జరిగినా వీరే బాధ్యత వహించవలసి ఉంటుందని తెలిపారు. మండల స్థాయి అధికా రులు, ఈఓపిఆర్‌డిలు, మండల ప్రత్యేక అధికారులు గ్రామాల్లో పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


## కుటుంబ సభ్యుల నలుగురు ఆత్మహత్య

**పాకాల, మేజర్‌న్యూస్ :** పాకాల మండలం మద్ది నాయన పల్లి పంచాయతీ, పెద్ద హరిజనవాడ గ్రామంకు చెందిన కుటుంబ సభ్యులు నలుగురు బావిలోకి ఆత్మహత్య చేసుకున్నారు. మద్ది నాయన పల్లి నుంచి కొమ్మి రెడ్డిగారి పల్లి రోడ్డు మార్గం నందు రోడ్డు పక్కన ఉన్న పూడు బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. తల్లి హేమలత , చిన్న పాప తేజశ్రీ మృతదేహాలు బయటపడ్డాయి. తండ్రి గిరి కొన ఊపిరితో ఉండగా 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. పెద్ద కుమార్తె తనుశ్రీ మృతదేహం బావి లోపలే ఉన్నట్లు సమాచారం. ఆత్మహత్యకు ఆర్థిక సమస్యలే కారణం అంటూ ఉన్న స్థానికులు, పాకాల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పెద్ద కుమార్తె మృతదేహం కోసం బావిలో గాలిస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పాకాల పోలీసులు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది



# హార్ట్ అటాక్ వచ్చిన వ్యక్తి కి పునః జన్మ ప్రసాదించిన ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ డాక్టర్లు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** అసాధ్యాన్ని సాధ్యం చేసిన జీవితం హార్ట్ అటాక్ కార్డియాక్ అరెస్టు తర్వాత, కారులో CPR చేస్తూ Recruiting తీసుకెళ్లిన రోగి కి - ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ డాక్టర్లు ప్రాణాలతో బ్రతికించ్చారు. డా. అభిషేక్ కాషా (ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్) గురువారం నిర్వహించిన విలేకురుల సమావేశంలో తెలిపారు: ఎటువంటి ఆశ లేకుండా ప్రారంభమైన ఈ ప్రయాణం ఇప్పుడు ఒక ఆశీర్వాదంగా మారింది. ఒక జీవితాన్ని రక్షించగలగడం వైద్యవృత్తిలో దక్కే గొప్ప గౌరవం. ఈ కేస్‌లో అసాధ్యమైన పరిస్థితిని సాధ్యం చేయగలిగాం.45 ఏళ్ల ఉదయ్ భాస్కర్ హార్ట్ అటాక్‌తో ఇంట్లోనే కుప్పకూలిపోయారు. కారులో CPR చేస్తూ ఆసుపత్రికి తీసుకురాబడ్డారు. అప్పటికే వారు అసిస్టోల్ స్టేట్‌లో (సుదీర్ఘ గుండె ఆగిపోవడం) ఉన్నారు. మా ఎమర్జెన్సీ టీమ్ తక్షణమే ACLS ప్రోటోకాల్ ప్రారంభించి, DC షాక్ ద్వారా గుండె తిరిగి పనిచేయించగలిగింది. వెంటనే కాథ్ ల్యాబ్‌కి తరలించి, IABP సహాయంతో ప్రోక్సిమల్ LADలో ప్రైమరీ PCI చేసి బ్లాక్ తొలగించాం. ఫ్లో తిరిగి సాధించి, హీమోడైనమిక్ స్టేబిలిటీ తీసుకురాగలిగాం. ఈ సమయంలో రోగికి ట్రిపుల్ వెస్సెల్ డిసీజ్‌తో పాటు ఎల్ఫ్ట్ డామినంట్ సర్క్యులేషన్ ఉండటం వల్ల పరిస్థితి అత్యంత సంక్లిష్టంగా మారింది. అయినా మా టీమ్ పట్టుదలతో పని చేసింది. ఈ విజయం పూర్తిగా టీమ్ వర్క్ ఫలితమని డా. అభిషేక్ పేర్కొన్నారు. విశేష ధన్యవాదాలు డా. స్వరూప్ నాయకత్వంలోని ఎమర్జెన్సీ టీమ్, కాథ్ ల్యాబ్ సమయానుకూల స్పందన, ICU అనస్థీషియా టీమ్ యొక్క అద్భుతమైన సహకారం.ప్రస్తుతం రోగి నడుస్తూ, మాట్లాడుతూ ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయ్యారు. ఇది అసిస్టోల్ నుండి పూర్తిస్థాయి రికవరీకి చేరిన అరుదైన ఉదాహరణ. మల్టీడిసిప్లినరీ టీమ్ వర్క్ వల్లే ఇది సాధ్యమైందని పేషెంట్ కుటుంబం తరపున మా టీమ్‌కి అభినందనలు అందాయి. డా. ప్రసాద్



(డైరెక్టర్) మాట్లాడుతూ, హార్ట్ ఎటాక్ వచ్చిన 3 నిమిషాల లోపే CPR చేయగలిగితే అనేక ప్రాణాలను కాపాడవచ్చని, సమయానుకూల స్పందన ఎంత ముఖ్యమో ఈ సంఘటన ద్వారా తెలుస్తుందని పేర్కొన్నారు.డా. సునందకుమార్‌రెడ్డి (డైరెక్టర్) మాట్లాడుతూ CPR యొక్క ప్రాముఖ్యత ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ ప్రెస్ మీట్ నిర్వహించాం. 3 నిమిషాల లోపు CPR లేకపోతే బ్రెయిన్ డెడ్ అవుతారు. అందుకే ప్రతి ఒక్కరూ CPR నేర్చుకోవాలి. అలాగే రోగిని త్వరగా ఆసుపత్రికి తరలించడమూ కీలకం. మా ఆసుపత్రిలో ఉన్న ప్రత్యేకత 2 కార్డియాలజిస్టులు, 2CTVS సర్జన్లు, అడ్వాన్స్డ్ ICU, ఎమర్జెన్సీ టీమ్ వల్ల అనేకమందిని రక్షించగలుగుతున్నామన్నారు. డా. శ్రీధర్ ముని (చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్) మాట్లాడుతూ”ఆస్టర్ నారాయణాద్రిలో బలమైన కార్డియాలజీ, ICU, ఎమర్జెన్సీ విభాగాల సమన్వయంతో రాయలసీమలో అత్యుత్తమ హృద్రోగ చికిత్స అందిస్తున్నాం. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను సమిష్టి కృషితో రక్షించగలగడం మా ఆసుపత్రికి గర్వకారణం. అలాగే CPR యొక్క ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని భావిస్తూ ఈ ప్రెస్ మీట్ నిర్వహించాం మన్నారు ఈ కార్యక్రమంలో డా. సుమంత్ రెడ్డి, డా. త్రిలోక్, డా. శ్రీకాంత్, డా. ప్రతిమ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# లైబ్రరీలలో పోటీ పరీక్షలకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలి

## - జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లా లోని అన్ని బ్రాంచ్ లైబ్రరీలలో వివిధ పోటీ పరీక్షల కొరకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎస్ ఎస్ శర్మ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రంథాలయల్లో పోటీ పరీక్షలకు, చిన్నపిల్లలకు ఉపయోగపడే విధంగా పుస్తకాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు, ప్రతి బ్రాంచ్ లైబ్రరీలలో పోటీ పరీక్షలు సంబంధించిన ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలని ఆ గది నందు మంచి వెలుతురు, త్రాగునీరు, టాయిలెట్ సౌకర్యం ఉండే విధంగా ఉండాలని ఆదేశించారు, వచ్చే గురువారం జిల్లాలో పనిచేయుచున్న లైబ్రేరియన్ లతో ప్రత్యేక టెలి కాన్ఫరెన్స్ గాని, జూమ్ కన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, ప్రతి ఒక్క పాఠశాల విద్యార్థులు కచ్చితంగా గ్రంథాలయాలలో ఒక గంట ఉండే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని అందుకు డీఈఓ కు, ఎంఈఓ కు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు, గ్రంథాలయ సెస్సు నిధులు, దిన, వార పక్ష, మాస పత్రికల వివరాలు, వివిధ పోటీ పరీక్షలు సంబంధించిన పుస్తకాల వివరాలను ఆరా తీశారు, గ్రంథాలయాల అభివృద్ధికి సంబంధించి 2025-26 బడ్జెట్ ను ఆమోదించడం జరిగిందని తెలిపారు. చిత్తూరు జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంథాలయ కార్యాలయం నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి డి ఐ పి ఆర్ ఓ ఎన్. వేలాయుధం, అడల్ట్ ఎడ్యుకేషన్ డిడి ఆజాద్ అహ్మద్ మెంబర్లుగా, డిపిఓ కార్యాలయం ప్రతినిధి, డీఈఓ కార్యాలయం ప్రతినిధి ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తిరుమలలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే

# బొజ్జల సంచలన వ్యాఖ్యలు



**తిరుమల, మేజర్ న్యూస్:** కలియుగ ప్రత్యేక దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దర్శించుకున్నారు. గురువారం ఉదయం వీఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొని ముక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయక మండపంలో వేద పండితులో వేదాసు రచన మరణించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. అనంతరం ఆలయం వెలుపల ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతు దేవుని సన్నిధిలో నిజం చెప్తున్న రాయుడు హత్య, వినుత విషయంలో నాకు ఎలాంటి సంబంధం లేదు.రాజకీయ కోణంలో నాపై వైసీపీ తీవ్ర అభాండాలు వేస్తోంది.దేవుని సాక్షిగా, కుటుంబం సాక్షిగా రాయుడు హత్య విషయంలో ఎలాంటి సంబంధం లేదు అని చెప్పారు.

## శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖ సినీ నిర్మాత డివివి దానయ్య



**తిరుమల, మేజర్ న్యూస్:** కలియుగ ప్రత్యేక దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని సినీ నిర్మాత డివివి దానయ్య దర్శించుకున్నారు. గురువారం ఉదయం వీఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొని ముక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయక మండపంలో వేద పండితులో వేదాసు రచన మరణించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. అనంతరం ఆలయం వెలుపల రోజా మీడియాతో మాట్లాడుతూ 24 వ తేదీ హరిహర వీరమల్లు సినిమా విడుదల కానుంది. పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా విజయవంతం కావాలని శ్రీవారిని కోరుకున్న.సెప్టెంబర్ 25 తేదీ మా ఓజీ సినిమా విడుదల కానున్నట్లు తెలిపారు. ఓజీ సినిమా భారీ విజయాన్ని సాధించాలని కోరుకున్న అని తెలిపారు.

## సి.ఎం అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం మా పూర్వజన్మ సుకృతం

### - ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గ యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కుప్పం ముద్దుబిడ్డ, రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కుప్పం మునిసిపాలిటీ పరిధిలో ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను మరింత అభివృద్ధి చేసేందుకు రూ. 22 కోట్లతో అభివృద్ధి కార్యక్రమానికి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం, డాక్టర్ సురేష్ బాబులు గురువారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుప్పం ప్రజలను తన బిడ్డల్లా భావించి అనునిత్యం కుప్పం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆయన చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల్లో మేము భాగస్వాములు కావడం మా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను అన్నారు.కుప్పం 2024 ముందు.. 24 తరువాత.. ఐదేళ్లలో అభివృద్ధి చేసి.. అభివృద్ధిలో కుప్పాన్ని ఆదర్శంగా నిలిపేందుకు సీఎం శ్రమిస్తున్నారు అన్నారు.ఆయన కృషిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని..ఆయనకు మనము చేసే మేలు.. ఇంతకంటే ఏముందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజకుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సతేంద్ర శేఖర్, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, యువ క్రీడాకారులతో కలిసి పాల్గొనడం జరిగింది.

# దేశంలోనే అత్యుత్తమ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా స్విమ్స్ : టీటీడీ చైర్మన్

- స్విమ్స్ అభివృద్ధికి ఏడాదికి రూ.140 కోట్లు.
- ఐఓసిఎల్ సహకారంతో
- రూ.22.01 కోట్ల విలువైన వైద్య యంత్రాలు ప్రారంభం
- పేదలకు ఉచిత వైద్యం : టీటీడీ చైర్మన్ బీ. ఆర్. నాయుడు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** పేదలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు స్విమ్స్ ను స్వర్గీయ ఎన్టీఆర్ ప్రారంభించారని, స్విమ్స్ దేశంలో అత్యుత్తమ వైద్య సేవా సంస్థగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు చెప్పారు. ఇందుకోసం టీటీడీ అవసరమైన సదుపాయాలు కల్పిస్తుందని, ఏడాదికి రూ.140 కోట్లు అందిస్తూ, ఆసుపత్రి అభివృద్ధికి విశేష కృషి చేస్తోందని చెప్పారు. స్విమ్స్ లో గురువారం అత్యాధునిక ఎం.ఆర్.ఐ, సిటీ స్కానర్ లను చైర్మన్ ప్రారంభించారు. అనంతరం చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ,ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ రూ. 22.01 కోట్ల విలువైన యంత్రాలను టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీవెంకటేశ్వర వైద్య కళా శాల (SVIMS)కు విరాళంగా అందించిందని IOL (Indian Oil Corporation) తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (CSR) కింద అత్యాధునిక వైద్య పరికరాలను అందించింది.

**విరాళంగా అందించిన పరికరాలు :** రూ. 14 కోట్లు విలువైన 3 టెస్లా ఎమ్ఆర్ఐ స్కానర్ (కంపెనీ పేరు MAGNETOM Vida - 14డి సిటి సిమ్యులేటర్ సిస్టం - రూ. 8 కోట్లు (కంపెనీ పేరు SOMATOM go. Sim - 1 (రేడియోథెరఫీ కోసం ఉపయోగిస్తారు) అడ్వాన్స్ టెక్నాలజీతో ఈ యంత్రాలను స్విమ్స్‌లో ఏర్పాటు చేస్తున్నాం. రాయలసీమలోనే అతి పెద్ద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అయిన స్విమ్స్ లో మాత్రమే అత్యాధునికి యంత్రాలు ఏర్పాటు కేన్సర్ రోగులకు ఎలాంటి సైడ్ ఎఫెక్స్ లేకుండా క్యాన్సర్ గడ్డను సులువుగా గుర్తించేందుకు ఈ యంత్రాలు ఉపయోగపడతాయి. మెదడు సంబంధ, క్యాన్సర్ గడ్డల గుర్తింపు, క్యాన్సర్ వ్యాధి ఏ ఏ అవయాలకు ఎంతెంత మోతాదులో ప్రాకిందో గుర్తించవచ్చు సంవత్సరానికి 2.5 లక్షల మందికిపైగా పేద రోగులకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించేందుకు ఈ యంత్రాలు ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఐఓసిఎల్ మార్కెటింగ్ డైరెక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ, సంస్థ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా స్విమ్స్ కు ఈ వైద్య పరికరాలను అందించిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని మాట్లాడారు. స్విమ్ డైరెక్టర్ ఆర్వీ కుమార్ మాట్లాడుతూ, టిటిడి ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా అత్యుత్తమ సేవలందిస్తున్నారు. శ్రీ పద్మావతీ వైద్య కళాశాలలో విద్యార్థినిలకు అత్యుత్తమ వైద్య విద్యను బోధిస్తున్నామన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ దివ్య ఆశీస్సులతో ప్రారంభమైన స్విమ్స్ అంచెలంచెలుగా ఎదిగి మహావృక్షంగా రూపాంతరం చెందుతోందన్నారు. అనంతరం స్విమ్స్ ఆసుపత్రిలోని శ్రీ పద్మావతి ఆడిటోరియంలో విద్యార్థులు, డాక్టర్లతో చైర్మన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర పెట్రోలియం నేచురల్ గ్యాస్ శాఖ మంత్రివర్యులు హరిదీప్ సింగ్ పూరి విద్యార్థులను, డాక్టర్లను ఉద్దేశించి ఉపన్యసిస్తూ టిటిడికి చెందిన స్విమ్స్ కు ఐఓసిఎల్ సంస్థ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా విరాళం అందించడం సంతోషకరమని మాట్లాడిన వీడియోను ప్రదర్శించారు. ఈ సందర్భంగా టిటిడి చైర్మన్ ను, ఐఓసిఎల్ ప్రతినిధులను స్విమ్స్ డైరెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో తుడా ఛైర్మన్ బోర్డు సభ్యులు డాలర్ దివాకర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (హెచ్ ఆర్) ముకేష్ రాజన్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, రేడియాలజీ విభాగాధిపతి డాక్టర్ విజయలక్ష్మి, ఐఓసీఎల్ ప్రతినిధులు దత్తాత్రేయ, బద్రినాథ్, ఇతర ప్రముఖులు, ఇతర వైద్యులు పాల్గొన్నారు.








## మేకల చిన్నేపల్లిలో చినుకు పడితే చెరువే

### - పట్టించుకోని అధికారులు
### - అవస్థల్లో విద్యార్థులు ప్రజలు

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** కొద్దిపాటి జల్లులు పడితేనే ఆ పాఠశాల ముందు చెరువును తలపిస్తుంది. విద్యార్థులు ప్రజలు అవస్థలు పడుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. చౌడేపల్లి మండలం శెట్టిపేట పంచాయతీ మేకలచిన్నేపల్లిలో గల ప్రాథమిక పాఠశాల చిన్నపిల్లల అంగన్వాడి కేంద్రం ముందు కొద్దిపాటి వర్షం పడితేనే చెరువును తలపిస్తోంది. ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాలతో పాటు పెద్ద ఉప్పరపల్లి వెళ్లే మార్గంలో ఈ దుస్థితి నెలకొని ఉంది. దీంతో విద్యార్థులు గ్రామస్తులు ఆ మార్గం గుండా వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలోకి వెళ్లాలంటేనే విద్యార్థులు భయభ్రాంతులకు లోనవుతున్నారు. అధికారులకు తెలిసినప్పటికీ పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఇకనైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలోని నీటిని కాలువల ద్వారా వెలుపలకి పంపేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, వాహనదారులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

## యానాదుల వివరాల సేకరణ



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** మండలంలోని కోగిలేరు సమీపంలో గల యానాది కాలనీలో ప్రభుత్వ ఆదేశాల మేరకు కుటుంబ సభ్యుల వివరాలను మండల, సచివాలయ అధికారులు సేకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ హనుమంతు, ఎంపీడీవో బాలాజీ యానాది కాలనీలో జరుగుతున్న కుటుంబ వివరాల సర్వే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యానాది కాలనీలో కుటుంబాల వారిగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి ఉన్నతాధికారులకు నివేదికలు పంపనున్నట్లు తెలిపారు. సర్వే సమయంలో యానాది కాలనీవాసులు అధికారులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోకిలేరు గ్రామపంచాయతీ సర్పంచ్ రమేష్ బాబు, ఈఓపిఆర్డీ శారదాదేవి, ఏపీఓ మురుగేష్, వెలుగు సిసి బాలు నాయక్, పవన్, వీఆర్వో శివ, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్త సావిత్రమ్మ పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో ఇంటింటికి సుపరిపాలన

**గుడిపాల, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన ద్వారా ప్రతి కుటుంబానికి మేలు జరుగుతోందని తెదేపా నాయకులు చెప్పారు. "సుపరిపాలనలో



తొలి అడుగు ఇంటింటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా గురువారం చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గుడిపాల మండలంలో తెదేపా నాయకులు గట్రాళ్లమిట్ట, నంగమంగళం, మండికృష్ణాపురం గ్రామపంచాయతీ పరిధిలో మండల స్థాయి తెలుగుదేశం నాయకులు స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో సాధించిన విజయాలు, చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పనులు నచ్చి గట్రాలమిట్ట సర్పంచి గుణవతి, వార్డు సభ్యులు జేపీ నాగం తెదేపా కండువా కప్పుకున్నారు. వెలుగాంబట్టి బీటీ రోడ్డును ప్రారంభించారు. కార్యక్రమంలో సుబ్బానాయుడు, అనిల్, బాలాజీ నాయుడు, ప్రతాప్ నాయుడు, నాగరాజు యాదవ్, హరి, గుర్రప్ప నాయుడు, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న మాజీ మంత్రి ఆర్కే రోజా



**తిరుమల, మేజర్ న్యూస్:** కలియుగ ప్రత్యేక దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మాజీ మంత్రి రోజా దర్శించుకున్నారు. గురువారం ఉదయం వీఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొని ముక్కులు చెల్లించుకున్నారు .దర్శన అనంతరం ఆలయ రంగనాయక మండపంలో వేద పండితులో వేదాసు రచన మరణించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. అనంతరం ఆలయం వెలుపల రోజా మీడియాతో మాట్లాడుతూ భగవంతుని దర్శనం చేసుకుంటే పాజిటివ్ ఎనర్జీ వస్తుంది.రాజకీయాల్లో ఉన్న వ్యక్తులు దేవదేవుని సేవలో పాల్గొనటం చాలా ముఖ్యం.భగవంతుడి ఆశీస్సులతో కొత్త బలంతో ప్రజల ముందుకు వెళు తున్నాం.ఎన్ని సార్లు చూసినా తనివితీరని స్వరూపం శ్రీవేంకటేశ్వర స్వామి వారిది.మాపై, ప్రజలపై శ్రీవారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నా అని తెలిపారు.

## అర్హులైన ఎస్ సి,ఎస్ టి కుటుంబాలకు దీపం గ్యాస్ కనెక్షన్లు మంజూరు



**శాంతిపురం, మేజర్ న్యూస్:** గురువారం 30 సొన్నేగానిపల్లె గ్రామ పంచాయతీ ఎస్ సి కాలనీ నందు ఎంపిడివో ఎ పి ఆర్ కుమార్ దీపం ప్రతిపాదిత లబ్దిదారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భముగా ఎంపిడివో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశముల మేరకు మండలమునందు అర్హులైన ఎస్ సి,ఎస్ టి కుటుంబాలకు దీపం గ్యాస్ కనెక్షన్లు అందించనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు రెండవ విడతగా 160 మంది లబ్దిదారులకు స్థానిక ప్రజా ప్రతినిధుల ద్వారా గ్రామసభలు నిర్వహించి గుర్తించడమైనదని. ఇంకనూ ఎవరైన అర్హులుగా వున్న లబ్దిదారులు స్థానిక పంచాయతీ కార్యదర్శి వారి ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. శాచురేషన్ పద్ధతిలో ఈ పథకం అమలవుతున్నందున అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశమును సద్వినియోగము చేసుకోవాలని ఎంపిడివో ఎ పి ఆర్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచు పుష్పామంజునాథ్, భాస్కర్, నేత్రావతి,మునెప్ప, మధుకుమార్, పంచాయతీ కార్యదర్శి జయప్ప, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఐఐటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లు పరిశీలన

**– శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**



ఏర్పేడు, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శనివారం తిరుపతి జిల్లా ఏర్పేడులో పర్యటన చేయనున్నారు. ఐఐటిలో పర్యటన నేపథ్యంలో ఏర్పేడు ఐఐటిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్బును ప్రారంభించనున్నారు. సదరు కార్యక్రమానికి తిరుపతి జిల్లా జెసితో కలిసి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.

# గిరిజన దంపతుల అదృశ్యం



**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు మండలం నెల్లటూరుకు చెందిన గిరిజన దంపతులు అదృశ్యంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. గూడూరు మండలం నెల్లటూరుకు చెందిన ఏకొల్లు మునేయ్య, రమణమ్మ దంపతులు రెండు వారాలుగా కనిపించడం లేదని బంధువులు తెలిపారు. గూడూరు కోర్టు సెంటర్లో సిమెంట్ వరల దుకాణంలో పని చేస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు రెండు వారాల క్రితం వారిని తీసుకొని వెళ్ళినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారి ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు పలు దగ్గర్ల విచారించిన ఫలితం లేకపోయింది. దీంతో గుఎరువారం సామాజిక మాద్యమాల్లో విషయం తెల్సుకున్న రెండో పట్టణ పోలీసులు విచారణ చేస్తున్నట్లు తెల్సింది. ఈ నేపద్యంలో వారి ఆచూకీ తెలిసినవారు 94 9428 88 09 ఫోన్ నెంబర్ కు సమాచారం అందివ్వాలని బంధువులు కోరుతున్నారు.

## బస్సు డిపోను సందర్శించిన తిరుపతి డిపిటిఓ



**వాకాడు, మేజర్‌న్యూస్ :** ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం కానున్న నేపథ్యంలో బస్సుల కండీషన్ బాగుండాలని ఆర్టీసీ తిరుపతి డిపిటిఓ జగదీష్ వాకాడు ఆర్టీసీ డిపో మేనేజర్‌ని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన గురువారం సాయంత్రం వాకాడు బస్సు డిపోను సందర్శిం చారు. అనంతరం డిపో అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈయన వెంట డిఎం పెంచలయ్య, ఎఎంఎఫ్ నారా యణ, ఎస్ఐ రఘురామయ్య, పలు యూనియన్ నాయకులు ఉన్నారు.

## లక్ష్మణ రేఖ పడ్డ నీటిని తాగి యువతికి అస్వస్థత



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని నక్క బండ గ్రామానికి చెందిన మహేష్ భార్య హేమావతి(20) పిల్లలు ఆడుకుంటూ త్రాగు నీటిలో లక్ష్మణ రేఖను పొరపాటున వేసి ఉన్న నీటిని తెలియక తాగడం వల్ల యువతి అస్వస్థతకు గురైంది గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## మాకు భద్రత కల్పించండి మాకు ప్రాణహాని ఉంది

**– డ్రైవర్ రాయుడు చెల్లెలు కీర్తన**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ కోటా వినుత చంద్రబాబు డ్రైవర్ శ్రీనివాసులు అలియాస్ రాయుడు సోదరి కీర్తన గురువారం శ్రీకాళహస్తి డిఎస్పిని కలిసి వినత పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాకు మా కుటుంబానికి ప్రాణహాని ఉందని భద్రత కల్పించాలని శ్రీకాళహస్తి డీఎస్పీని కోరింది. మా కుటుంబానికి కొంతమంది కూటమి నాయకులు 30 లక్షలు ఆఫర్ చేశారు. మేము ఒప్పుకోలేదు అని తెలిపారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మీద అనుమానం ఉందని అంటున్నారు మాకు తెలియదు అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జనసేన పార్టీ ఇంచార్జి. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎందుకు స్పందించడం లేదు అని తెలిపారు. చిన్న విషయానికే స్పందించే పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎందుకు ఇలా చేస్తున్నాడు అని అన్నారు. మేము పవన్ కళ్యాణ్ తో మాట్లాడాలి అవకాశం ఇవ్వండి అని తెలిపారు. దయచేసి సోషల్ మీడియాలో వస్తున్న మా అన్న కు అక్రమ సంబంధం అని అంటున్నారు. దానిలో వాస్తవాలు లేవని తెలిపారు. ఈ సందర్భంగా రాయుడు చెల్లెలు కీర్తన ఇచ్చిన ఫిర్యాదును పూర్తి వివరాలు ఉంటేనే ఫిర్యాదు తీసుకుంటామని శ్రీకాళహస్తి పోలీసులు ఆమె ఫిర్యాదు తీసుకోలేదు. జనసేన ఇన్చార్జి వినుత కోట రాయుడు హత్యకు గురైన సంగతులు తెలిసిందే. రాయుడు చెల్లెలు కీర్తన గురువారం కాళహస్తి డిఎస్పి కార్యాలయానికి వెళ్ళింది. మాకు ప్రాణహాని ఉందని మాకు భద్రత కల్పించాలని డిఎస్పిని కోరింది శ్రీనివాసులు అలియాస్ రాయుడు కు కోటా వినూతలతో అక్రమ సంబంధం ఉందని సోషల్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. మా అన్న రాయుడు అలాంటి వ్యక్తి కాదని ఇది పూర్తిగా అబద్ధమని ఎవరైతే ఈ కథనాలు పెడుతున్నారో వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరింది.

## బాబు షూరిటీ-మోసం గ్యారెంటీ సభకు తరలి వైకాపా శ్రేణులు

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** బాబు షూరిటీ మోసం గ్యారెంటీ ఇంటింటి ప్రచారంపై జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు గురువారం గూడూరులో నిర్వ హించిన కార్యక్రమానికి చిట్టమూరు మండలంలోని పలు గ్రామాల నుండి వైకాపా శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.వైకాపా సీనియర్ నాయకులు గొట్టికాటి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో మొలకలపూడి నుండి పెద్ద ఎత్తున వైకాపా నాయకులు పలువురు తరలి వెళ్లారు. మోసపూరిత హామీలతో అధికారం చేపట్టిన తెలుగుదేశం మోసాలను ప్రజల్లో ఎండగట్టేందుకు వైకాపా శ్రేణులు సిద్ధం కావాలని గొట్టికాటి రవీంద్రా రెడ్డి పిలుపునిచ్చారు. ఇసుక,మట్టి,గ్రావెల్ మాఫియా నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా దోచుకుంటూ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిన కూటమి మోసాలను ప్రజల్లో ఎండగట్టి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన ఆవశ్యకతను గూర్చి వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్న గొట్టికాటి బాబు షూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేస్తామని ఈ సందర్భంగా మేజర్ న్యూస్‌కు తెలిపారు.



## తెలుగుదేశంలో చేరిన సుంకర కృష్ణ యాదవ్



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** మండలంలోని మొలకలపూడికి చెం దిన వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు,మొలకలపూడి సచివాలయ మాజీ కన్వీనర్ సుంకర కృష్ణ యాదవ్ గురువారం తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు.గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ తెలుగుదేశం పార్టీ జెండా కప్పి కృష్ణ యా దవ్‌ను పార్టీలోకి ఆహ్వానించారు.సచివాలయ మాజీ కన్వీనర్‌గా, వైయస్ఆర్సీపీలో క్రియాశీలకంగా పనిచేసి,ఓటు బ్యాంకు కలిగిన సుంకర కృష్ణ యాదవ్ తెలుగుదేశంలో చేరడంతో మొలకల పూడిలో పార్టీకి మరింత బలం పెరిగిందని పలువురన్నారు. తెలుగుదేశం బీసీ సెల్ మండల అధ్యక్షులు దొడ్డగ వెంకట రమణయ్యకు అత్యంత సన్నిహితుడుగా,స్నేహితుడుగా మెలిగిన సుంకర కృష్ణ యాదవ్‌ను పార్టీలోకి తీసుకురావడంలో క్రియాశీల కంగా వ్యవహరించారు. గురువారం మండల అధ్యక్షులు కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో,పార్టీ స్థానిక సీనియర్ నాయకులు వేదనపర్తి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో గూడూరు శాసనసభ్యులు తెదేపా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం శుభ పరిణామమని ఈ సందర్భంగా దొడ్డగ వెంకటరమణయ్య మేజర్ న్యూస్ కు తెలిపారు.

## ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకై స్థలపరిశీలన



**కోట, మేజర్‌న్యూస్ :** కోట పంచాయతీ పరిధిలోని శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీలో 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకై కోట మాజీ ఎంపీపీ, టీడీపీ నాయకులు నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి స్థల పరిశీలన చేశారు. గురువారం శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీకి చెందిన గిరిజనులతో కలిసి ఆయన కాలనీలో పర్యటించి పలు ప్రాంతాలను పరిశీలించారు. స్థానిక గిరిజనులందరికి ఆమోదయోగమైన ప్రదేశంలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని గుర్తించారు.ఈ సందర్భంగా నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కోట పంచాయతీ పరిధిలోని శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీలో ఎంతోకాలంగా లో–ఓల్టేజ్ సమస్య ఉందని అన్నారు. ఇక్కడి లో–ఓల్టేజ్ సమస్య గూర్చి కాలనీ వాసులు తన వద్దకు వచ్చి పలుమార్లు తమ బాధలు చెప్పుకుని వాపోయారని తెలిపారు. దీంతో గత నెలలో తాను గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి వివరించడంతో ఎమ్మెల్యే 100 కెవి ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయించారని అన్నారు. నల్లపురెడ్డి వినోద్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, ఏడీకి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి వెంట కోట సర్పంచ్ ఇండ్ల వెంకటరమణమ్మ, ఉపసర్పంచ్ గాది విజయభాస్కర్, కోట మాజీ ఎంపీటీసీ తిరుమల శెట్టి ప్రసాద్, గూడూరు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆనందానికి ప్రతీక పసుపు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆతవాదానికి, సూర్యరశ్మికి ఆనందానికి ప్రతీక పసుపు అని, అలాంటి పసుపు పండగను గురువారం రాయల చెరువు రోడ్డు లోని సుధాహ స్కూల్ లో వేడుక నిర్వహించారు. ప్రతి వ్యక్తిలో పసుపు రంగు ఆనందం, శక్తి అనుకూలత, తెలివితేటలు ఆనందాన్ని ఇస్తుందని, అందుచేత జూలై 17న పసుపు దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. విద్యార్థులకు పసుపు రంగు దాని ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థులందరూ పసుపు రంగులో వివిధ విధాలుగా పసుపు దుస్తులు ధరించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థుల కోసం ప్రత్యేకంగా క్రాఫ్ట్ యాక్టివిటీని ఏర్పాటు చేశారు. ఇందులో విద్యార్థులు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇది ప్రతి విద్యార్థిపై దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపుతూ అద్భుతమైన అభ్యసనం అనుభవం నేర్చుకుని సంతోషంగా ముందుకు సాగాలని స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నీలిమ, డైరెక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌ను కలిసిన వెంకటరమణారెడ్డి

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ శ్రీ హరిహర హనుమ దీశ్వర అయ్యప్ప సాయి రాం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎస్.కె వెంకటరమణారెడ్డి కలిశారు. మంగళగిరిలోని మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న ప్రజా దర్బార్లు కలిసి పుంగనూరు నియోజకవర్గ పరిస్థితులను వివరించారు. అదేవిధంగా రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేశారు. అంతేకా కుండా నియోజకవర్గ పరిస్థితులపై నారా లోకేష్ ఆరా తీసినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచులకు సంఘ మాజీ అధ్యక్షుడు ఎద్దుశేఖర్ నాయుడు, రైతు అధికార ప్రతినిధి సోమల సురేష్, తంబళ్లపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొండ్రెడ్డి తదితరులు కలసి పుష్పగుచ్చం అందించారు.



## సీసీఎం అండ్ సీఎస్ ప్రిన్సిపల్‌గా వెంకటేశ్వర్లు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ కాలేజ్ ఆఫ్ కామర్స్ మేనేజ్మెంట్ అండ్ కంప్యూటర్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్‌గా ప్రొఫెసర్ మిడసల వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం వర్సిటీ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. 1992లో వర్సిటీలో అధ్యాపకులుగా చేరిన ఆయన 32 ఏళ్లుగా వర్సిటీలో వివిధ హోదాలలో పనిచేశారు. ఆయన పర్యవేక్షణలో 28 పీహెచ్డీ, 7ఎంఫిల్, 10 పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ లు అందజేశారు. ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టిన అనతరం ఆయన మాట్లాడుతూ బోధన బోధనేతర సిబ్బంది సహకారంతో సీసీఎం అండ్ సీఎస్ విభాగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులకు ఆయనకు అభినందనలు తెలిపారు.

## ఎస్‌జిఎస్ విద్యార్థులు అవార్డులు కైవసం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బెంగుళూరు రాష్ట్రం బీదర్‌లో రెండు వారాల పాటు జరిగిన ఆల్ ఇండియా వాయు సైనిక్ క్యాంప్ లో టీటీడీకి చెందిన ఎస్ జి ఎస్ కళాశాల ఎన్ సి సి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభకనబరచి అవార్డులు కైవసం చేసుకున్నారు. ఈ మేరకు గురువారం కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ బి. సత్యనారాయణ విద్యార్థులను ప్రత్యేకం అభినందించా రు. ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జరిగిన వాయు సైనిక్ క్యాంప్లో కళాశాల విద్యార్థి లీలాసాగర్ పాల్గొని ప్రతిభ అవార్డును దక్కించుకోవడం అభినందనీయమన్నారు. అలాగే స్థానిక ఓ ప్రైవేటు స్కూల్లో జరిగిన కంబైన్డ్ యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్లో కళాశాలకు చెందిన 27 మంది విద్యార్థులు ప్రతిభ చూపి ధృవపత్రాలు అందుకోవడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ప్రిన్సిపల్ పరమేశ్వర, డాక్టర్ కోటీశ్వరయ్య, డాక్టర్ మాదన్న, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సంజాయిషీ లేకపోతే విధుల నుంచి తొలగిస్తాం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మండలంలో వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఏ.బాలకృష్ణ 2023 జనవరి 24వ తేదీ నుంచి నేటి వరకు విధులకు హాజరు కాకుండా అనుమతి తీసుకోకుండా వ్యవహరిస్తున్నారని జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎస్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విధుల గైర్హాజరుపై మండల విద్యాశాఖాధికారి ద్వారా తాఖీదు నోటీసులు పోస్ట్ ద్వారా పంపామన్నారు. కానీ ఆ ఉపాధ్యాయుడు ఆ నోటీసులను స్వీకరించకుండా కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు. మూడు రోజులలోపు నోటీసులు స్వీరించి ఎంఈఓ కార్యాలయంలో హైజరై సంజాయిషీ ఇవ్వాలని, లేనిపక్షంలో విధుల నుంచి శాశ్వతంగా తొలగించే చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నాం : ఎమ్మెల్యే పాశిం

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ అయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజల వద్దకే పాలన దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు.గురువారం చిట్టమూరు మండలంలోని బురదగాలి కుమ్మరిపాళెం, ఎల్లూరు పంచాయితీల పరిధిలోని గ్రామాలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. వైయస్ఆర్సీపీ హయాంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న తీర ప్రాంత గ్రామాల ప్రజలకు సౌకర్యవంతమైన రోడ్లు,మౌలిక వసతుల కల్పనకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామన్న ఎమ్మెల్యే పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఇంటిటికి వెళ్లి ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి,అందించిన సంక్షేమ కార్యక్రమాలను వివరించి, కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజలకు మంచి చేయాలన్న లక్ష్యంతో నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై చిత్తశుద్ధితో పని చేస్తున్నామన్నారు.తన గెలుపుకు ఈ ప్రాంతం నుండి మెజారిటీ రాకపోయినా పేదల రుణం తీర్చుకోవడంతో పాటు,ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా మోదీ, బాబు,పవన్ త్రయం ఆధ్వర్యంలో అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.మండల అధ్యక్షులు కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కు ఆయా పంచాయితీల నాయకులు ఘన స్వాగతం పలికారు.పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెదేపా మండల కార్యదర్శి గుంపర్ల చిన్నారావు,సీనియర్ నాయకులు శివ కోటారెడ్డి,శ్రీపతి బాబు,సుధాకర్ రెడ్డి,ఎర్రబోతు సుబ్రహ్మణ్యం,నరేష్ రెడ్డి,మారంరెడ్డి జనార్దన్ రెడ్డి, గుండుబోయిన కస్తూరయ్య, కామిరెడ్డి సునీల్ రెడ్డి,మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రషీద్, కాపులూరు చెంచురామయ్య ఆచారి, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పాము కాటుతో మహిళకు అస్వస్థత

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బండ్లపల్లి పంచాయతీ ధర్మవరం పల్లి గ్రామానికి చెందిన నాగరాజురెడ్డి భార్య జయమ్మ(47) టమోటా చెట్లలో గురువారం ఆవులకు మేతకొస్తుండగా రక్తపింజరి కరవడంతో తీవ్ర అస్వస్థతకు గురైంది గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.





## సంస్కృత వర్సిటీని సందర్శించిన మాడభూషి శ్రీధర్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత వర్సిటీని మాజీ ఇన్ఫర్మేషన్ కమిషనర్, ప్రస్తుతం మహేంద్ర యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లా డీన్ మాడభూషి శ్రీధర్ గురువారం సందర్శించారు. అనంతరం వర్సిటీ రిజిస్ట్రార్ వెంకటనారాయణరావు, పలు విభాగాల అధ్యాపకులతో సమావేశమయ్యారు. సంస్కృత అధ్యయనం, బోధన, ఇంటిగ్రేటెడ్ కోర్సులు, యూజీ, పీజీ కోర్సుల నిర్వహణపై అడిగి తెలుసుకున్నారు. యోగా విభాగంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులను ప్రతిభను ప్రత్యక్షంగా తిలకించి అభినందించారు. సెంట్రల్ లైబ్రరీ, మాన్స్క్రిప్ట్ విభాగం, ల్యాబ్ ను సందర్శించి హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ సంస్కృత జ్ఞానాన్ని, ఆధునిక పరిజ్ఞానం, టెక్నాలజీతో సమన్వయం చేసి ముందుకు వెళ్లడం అభినందనీయమన్నారు. ఇందులో ఆయనతో పాటు వర్సిటీ పీఆర్ ప్రొఫెసర్ రమేష్ బాబు, ఏపీఆర్ఓ డాక్టర్ కనకాల కుమార్, డాక్టర్ మాధవరావు, డాక్టర్ శేఖర్రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## బోయకొండ ఆలయ చైర్మన్ పదవి బీసీలకు ఇవ్వాలి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని అంబేద్కర్ భవనంలో గురువారంమీడియా సమావేశంలో ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన బీసీలకు సముచిత న్యాయం కల్పించడం లేదని గతంలో అధికారంలో ఉన్న వైసిపి అయితే నేమి ఇప్పుడున్నకూటమి ప్రభుత్వ ము బీసీలపై తీరు మాత్రం ఒకే విధంగా ఉందన్నారు 1981 నుండి బోయకొండ పాలకవర్గం ఏర్పడినఇప్పటివరకు ఒక్కసారి కూడా బీసీలకు చైర్మన్ పదవి కేటాయించలేదు అన్నారు బోయకొండ గంగమ్మ దేవస్థానం చైర్మన్ పదవి బీసీ సామాజిక వర్గానికి కేటాయించాలని బీసీ ఐక్య సంఘాల తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గంగులప్ప శ్రీనివాసులు రామయ్య వెంకటరమణ షబానా గంగులమ్మ ప్రతిభా భారతి తదితరులు పాల్గొన్నారు.



## మధ్యాహ్నం భోజనం తనిఖీ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని కేయం పురం పంచాయతీలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యతలు మాల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ పొన్న యుగంధ ర్ గురువారం పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేసి.,విద్యార్థులలో దృఢ సంకల్పాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందింప చేసి, లక్ష్యసాధన వరకు కాపీ కొట్టకుండా, పక్కచూపు చూడకుండా ఉన్నత లక్ష్యంతో ఎదిగే విషయాలను.వర్షం కురిసినప్పుడల్లా పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిలబడిపోయి అసౌకర్యంగా ఉన్న పరిస్థితిని గమనించి, 15 రోజుల్లో చక్కటి పరిష్కారం చూపుతామని హామీ. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సునీత, జనసేన పార్టీ మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ రాజేష్, ఉపాధ్యక్షులు సూర్య నరసింహలు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలతో తల్లీబిడ్డకు ప్రమాదం

**గూడూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ముత్యాలపాడు ఉపకేంద్రం పరిధిలో పాలిచర్లవారి పాళెం గ్రామం నందు బాల్య వివాహాలు మరియు టీనేజ్ గర్భములు గురించి అవగాహన సదస్సు ను నిర్వహించారు. గురువారందుయం పిహెచ్‌సి వైద్యధికారి డాక్టర్ తేజస్విని వైద్యాధికారి, సిడిపిఓ మహబూబీ, పర్యవేక్షకులు రవికుమార్, సూపర్‌వైజర్ రేణుకమ్మ, అన్నపూర్ణమ్మ, మహిళా పోలీస్ దివ్య, సిహెచ్ఓ ప్రత్యూష, ఆరోగ్య కార్యాకర్త జ్యోతి, అంగన్వాడీ టీచర్లు షాకీర,కృష్ణమ్మ, జరీనా, హరిత, లక్ష్మి ఆషా కార్యాకర్తలు పాల్గొని కార్యక్రమంకు విచ్చేసిన తల్లులకు గర్భవతులకు, బాల్య వివాహాలు చేసుకున్న దంపతులకు తక్కువ వయస్సులో వాహాలు, గర్భం దాల్చడం వల్ల కలిగే దుష్ప్రరిణామాలను వివరించారు. నాయకులు గ్రామాల్లో ఇలాంటి వివాహాలను జరగకుండా వారికి తగిన అవగామన కల్పించాలన్నారు. తక్కువ వయసులో వివాహాలు చేయడం వలన గర్భిణీ సమయం లో వచ్చే ఆరోగ్య సమస్యలు గురించి, టీనేజ్ లో గర్భం రాకుండా తాత్కాలిక పద్ధతులు గురించి, టీనేజ్ పిల్లలకు వివాహం చేయడం చట్టరీత్య నేరం గురించి అవగాహన కల్పించినారు.



## వైభవంగా చాముండేశ్వరి జయంతి ఉత్సవాలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని తూర్పు మొగసాల వద్ద వెలసిన శ్రీ చాముండేశ్వరి దేవి ఆలయంలో గురువారం జయంతి ఉత్సవాలు జెట్టి కుల స్థుల పెద్దలు అర్చకులు శాస్త్రోత్తంగా వేద మంత్రాలతో జయంతి ఉత్సవాలు ప్రారంభించారు అమ్మవారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు అర్చకులు ప్రత్యేక పుష్పలతో అమ్మవారినిప్రత్యేక అలంకరణచేసి ఊరేగించారుఅన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు.







# హస్తకళలకు ప్రాముఖ్యత తీసుకొస్తాం..

## రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ హరిప్రసాద్

**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** ఏజెన్సీ ప్రాంతాలలోని హస్తకళాకారులు తయారుచేసిన వస్తువులకు ప్రాముఖ్యత తీసుకొని వస్తామని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. గురువారం రంపచోడవరం, అరకు నియోజకవర్గాలలోని ఏజెన్సీ ప్రాంతాలు అయినా వేములవాడ పంచాయతీ సువర్లపాడు గ్రామంలో 40 మంది హస్త కళాకారుల నైపుణ్యంతో తయారుచేసిన వెదురు వస్తువులను రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ పరిశీలించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న హస్తకళల ను అభివృద్ధి చేయాలన్నదే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనలు, లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ హస్త కళాకారులు తయారుచేసిన వస్తువులకు జిఐ ట్యాగింగ్ తో పాటు క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. అటవీ శాఖ అధికారులతో మాట్లాడి అడవిలో దొరికే ముడిసరకు సరసమైన ధరలకు లభించేలా అటవీశాఖ అధికారుల తో చర్చలు జరిపి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. వారు తయారు చేసిన అటవీ ముడి సరుకుతో చేసిన వస్తువులకు లాభాదాయకమైన ధరలు లభించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారు ఆర్థికంగా బలపడేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి, అరకు పార్లమెంటు ఇంచార్జ్ డాక్టర్ గంగులయ్య పిఓసి రాజశేఖర్ రెడ్డి, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

### స్వచ్ఛ సర్వేక్షన్ 2024లో

# చిత్తూరుకు స్టార్ రేటింగ్

## 824 నగరాలతో పోటీపడుతూ జాతీయ స్థాయిలో 273వ ర్యాంకు, రాష్ట్రస్థాయిలో 8వ ర్యాంకు



**చిత్తూరు కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** స్వచ్ఛ సర్వేక్షన్ 2024లో చిత్తూరు నగరపాలక సంస్థ జాతీయస్థాయిలో మెరుగైన ర్యాంకులు సాధించింది. జీ.ఎఫ్.సీ (గార్బేజ్ ఫ్రీ సిటీ)లో మొదటిసారి స్టార్ రేటింగ్ సాధించింది. స్వచ్ఛ సర్వేక్షన్ – 2024 ఫలితాలను కేంద్ర ప్రభుత్వం గురువారం ప్రకటించింది. ఈ ఫలితాల్లో జాతీయస్థాయిలో చిత్తూరు నగరపాలక సంస్థ 273 సాధించినట్లు నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్ చెప్పారు. గార్బేజ్ ఫ్రీ సిటీ విభాగంలో సింగల్ స్టార్ రేటింగ్, ఓడిఎఫ్ ప్లస్ సర్టిఫికెట్ సాధించింది. 1-10 లక్షల జనాభా కేటగిరీలో జాతీయ స్థాయిలో 824 నగరాలతో పోటీపడుతూ చిత్తూరు నగరపాలక సంస్థ 273వ సాధించింది. రాష్ట్ర స్థాయిలో 67 నగరాలతో పోటీపడుతూ 8వ స్థానంలో నిలిచింది. స్వచ్ఛ సర్వేక్షన్ లో జాతీయ స్థాయిలో గత ఏడాది 446 నగరాలు పోటీపడగా.. ఈ ఏడాది ఏకంగా 824 నగరరాలు పోటీ పడ్డాయి. జనాభా పరంగా మనకంటే ఎక్కువ జనాభా ఉన్న నగరాలతో దీటుగా పోటీపడుతూ.. పారిశుద్ధ్యం, ఇంటింటి తడి, పొడి చెత్త సేకరణ, డంపింగ్ యార్డ్ నిర్వహణ, ఓడిఎఫ్ ప్లస్, సిటిజన్ ఫీడ్ బ్యాక్ కేటగిరీలో గతంలో కంటే మెరుగైన మార్కులు సాధించింది. స్వచ్ఛ సర్వేక్షన్ 2024లో మెరుగైన ఫలితాలు సాధించడంలో కృషి చేసిన అధికారులు, సిబ్బందికి, సహకరించిన నగర ప్రజలకు కమిషనర్ పి నరసింహ ప్రసాద్ అభినందనలు తెలిపారు.


# ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించండి



**కె బి పురం మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్వం తెలుగుదేశం ప్రభుత్వంలో చేపట్టిన సహజ ఎరువుల కంపోస్ట్ కేంద్రం శిధిలావస్థకు చేరటం గమనహార్హం అని కే వి బి పురం గ్రామ ప్రజలు వాపోతున్నారు. సహజ ఎరువుల కంపోస్ట్ కేంద్రం ఎంతో ఉపయోగ ˇకరంగా ఉండేదని వ్యర్థాలను తీసుకొచ్చి అక్కడ వేయటం చాలా సౌకర్యంగా ఉండిందని ఇప్పుడు ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా వ్యర్థాలను వేస్తున్నారని గ్రామ ప్రజలు చెప్పడం జరిగింది. అయి నా మెయింటెనెన్స్ లేక సహజ ఎరువుల కంపోస్టు కేంద్రం శిథిలావస్థకు రావడం బాధాకరమని గ్రామ ప్రజలు వాపోయారు. సహజ ఎరువుల కంపోస్టు కేంద్రం మండల కేంద్రంలో రహదారి పక్కనే ఉండి ప్రతిరోజు ఈ రహదారి మీద ప్రభుత్వ అధికారులు తిరుగుతూ ఒక్క అధికారి కూడా స్పందించక పోవడం గమనార్హం అని గ్రామ ప్రజలు చెప్పడం జరిగింది. మండల కేంద్రంలోనే ఇలాగ ఉంటే మారుమూల ప్రాంతాల్లో ఇంకా చాలా దయనీయంగా ఉంటుందే మోనని చెప్పడం జరిగింది . ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించుకోవ డం ప్రతి ఒక్క అధికార బాధ్యత అని ఇంత శిథిలావస్థకు చేరేవరకు కూ డా ఏఒక్క అధికారి స్పందించ లేదని గ్రామ ప్రజలు చెప్పడం జరిగింది. ఇకనైనా ప్రతి ఒక్క ప్రభుత్వ ఆస్తులను అధికారు పరిరక్షించాలని అలాగే ఏదైనా మరమ్మత్తులు ఉంటే ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి త్వరగతిన పరిష్కరించేలా అధికారులు చొరవ చూపాలని కేవీబీ పురం మండల ప్రజలు కోరడం జరిగింది.

# గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన నిందితుడు

## 6 కేజీల గంజాయి స్వాధీనం



**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్ :** గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న ప్రకాశం జిల్లా కనిగిరి తాలూకా పామూరు ఎర్ర చేనుకు చెందిన శ్రీరాములు కుమారుడు రమేష్ ను ఈస్ట్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి ఆరు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈస్ట్ సీఐ శ్రీనివాసులు కథనం మేరకు గంజాయి అక్రమ రవాణా చేసే రమేష్(56) ఇదివరకే గంజాయి అక్రమ రవాణా కేసులలో ముద్దాయిగా ఉన్న ఒడిస్సా రాష్ట్రానికి చెందిన గోపాల్ ఒంగోలులో రమేష్ ను సంప్రదిస్తాడు. తాను అందజేసిన గంజాయిని తిరుపతిలో వేరే వాళ్లకు అప్పగిస్తే 4000 నుండి 6000 వరకు ముట్ట చెప్పేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. చెన్నైకి చెందిన అబీకి చేరవేస్తూ డబ్బులు తీసుకున్నట్లు విచారణలో తేలింది. ఈ నేపథ్యంలో గురువారం రేణిగుంట రోడ్డు లోని పోస్టల్ కాలనీ క్రాస్ చింతల చేను రైల్వే గేటు వద్ద గోపాల్ వద్ద రమేష్ గంజాయి తీసుకొని సీఐ శ్రీనివాసులు నేతృత్వంలో ఎస్సై హేమాద్రి పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకొని రమేష్ ను అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించడంతో గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



## తిరుమల వెంకటేశ్వర స్వామి సన్నిధిలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల కుటుంబ సభ్యులు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తిరుమల వెంకటేశ్వర స్వామి సేవలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకున్నారు.

# గ్రామ బహిష్కరణ ఫిర్యాదుపై విచారణ



**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు మండలం మొనపాళెం గ్రామంలో ఓ కుటుంబాన్ని గ్రామ బహిష్కరణ చేశారంటూ గత రెండు రోజులుగా వచ్చిన వదంతులు నిజం కాదని వాకాడు మండల తహసీల్దార్ రామయ్య వెల్లడించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ తోపాటు ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎస్సై నాగబాబులు గురువారం గ్రామంలో పర్యటించారు. తహసీల్దార్ మాట్లాడుతూ మొనపాళెం గ్రామంలో ప్రభత్వ భూముల ఆక్రమణలపై వివాదం చెలరేగి ఓ కుటుంబాన్ని వెలివేశారని వచ్చిన ఆరోపణలపై గ్రామంలో విచారించడం జరిగిందన్నారు. భూ ఆక్రమణల వివాదంలో గ్రామం ఒక్కటై తమ కుటుంబాన్ని వెలివేశారని ఆశిరెడ్డి కుటుంబం వాపోవడంతో పూర్తి స్థాయిలో విచారణ జరపడంతో అందులో వాస్తవం లేదని తహసీల్దార్ తేల్చారు. ఒక వేళ భవిష్యత్లో ఇలాంటి ఘటనలు జరిగినా వారిపై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రామయ్య హెచ్చరించారు. భూ వివాదానికి సంబంధించి ఆక్రమణ దారులకు నోటీసులు ఇవ్వడం జరుగుతుందన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## స్వచ్ఛ సర్వేక్షన్ -2024లో
## మెరుగైన ఫలితాలపై ఎమ్మెల్యే అభినందన



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ సర్వేక్షన్ 2024లో చిత్తూరు నగరపాలక సంస్థ మెరుగైన ఫలితాలు సాధించడంపై నగరపాలక సంస్థ అధికారులను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అభినందించారు. గురువారం కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షన్ 2024 ర్యాంకులను ప్రకటించింది. ఇందులో చిత్తూరు నగరపాలక సంస్థ 1-3 లక్షల జనాభా కలిగిన నగరాల పరిధిలో రాష్ట్ర స్థాయిలో 67 నగరాలతో పోటీపడుతూ 8వ ర్యాంకు, జాతీయ స్థాయిలో 824 నగరాలతో పోటీపడుతూ 273 ర్యాంకు సాధించడంపై సంతోషం వ్యక్తం చేశారు. మొదటిసారి గార్బేజ్ ఫ్రీ సిటీ విభాగంలో స్టార్ రేటింగ్ అర్హత సాధించడంపై నగరపాలక అధికారులను, పారిశుద్ధ్య విభాగం కార్మికులను అభినందించారు. స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకింగ్లో ఉత్సాహంగా పాల్గొని తమ వంతు సహకారాన్ని అందించిన నగర ప్రజలకు అభినందనలు తెలిపారు. మరిన్ని మౌళిక సదుపాయాలను మెరుగుపరచుకొని వచ్చే ఏడాది మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా అధికారులకు కృషి చేయాలని, ప్రజల భాగస్వామ్యం మరింత పెరగాలని ఎమ్మెల్యే కోరారు.

## సిద్దవరం సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన పాదార్తి కోటేశ్వరరెడ్డి



**కోట, మేజర్ న్యూస్:** కోట మండలం పుచ్చలపల్లి గ్రామానికి చెందిన టీడీపీ జిల్లా కార్యదర్శి పాదార్తి కోటేశ్వరరెడ్డి కోట మండల సిద్దవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) చైర్మన్‌గా నియమితులయ్యారు. గురువారం సిద్దవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) కార్యాలయం లో చైర్మన్ గా పాదార్తి కోటేశ్వరరెడ్డి బాధ్యత లు చేపట్టారు. అధికారులు సమక్షంలో చైర్మన్ గా సంతకం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన, బిజెపి కూటమి నాయుకులు, కార్యకర్తలు, అభిమానులు శాలువా లు కప్పి పూల మాలలు, పుష్ప గుచ్చలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సొసైటీ అధ్యక్షులు గా ఎంపిక చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ బాబు, ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు కోటేశ్వరరెడ్డి,ఈ పదవి లభించడంలో ప్రత్యేకంగా సహకరించిన టీడీపీ శ్రేణులు కు ధన్యవాదములు తెలిపారు.ఈ సందర్భంగా పాదార్తి మాట్లాడుతూ సిద్దవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోనీ రైతులకు అండగా నిలిచి వారి ఉన్నతికి కృషి చేస్తాను అని తెలిపారు.

## రోటరీ వెస్ట్ నూతన కమిటీలు ఎంపిక




**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని రోటరీ భవనంలో రోటరీ వెస్ట్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. పట్టణంలోని సొసైటీ ప్రాంతంలో ఉన్న రోటరీ భవనంలో బుధవారం సాయంత్రం రోటరీ వెస్ట్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. కమిటీ నూతన అద్యక్షుడిగా దువ్వూరు విజయ భాస్కర్ రెడ్డి, కార్యదర్శిగా కందాటి రాఘవ రెడ్డి ఎంపికయ్యారు. దీంతో డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ బొమ్మిరెడ్డి సురేంద్ర రెడ్డి వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా బొమ్మిరెడ్డి తదితరులు మాట్లాడుతూ అంతర్జాతీయ సేవాసంస్ద అయిన రోటరీ క్లబ్‌లో సభ్యులుగా ఉండడం ఎంతో గర్వకారణమని తెలిపారు. సమాజానికి అవసరమైన కార్యక్రమాలు చేస్తూ వెస్ట్ క్లబ్ కి మంచి పేరు తీసుకురావాలని వివరించారు. ఇంజినీరింగ్ చదువుతున్న పేద విద్యార్ధికి నాగిరెడ్డి చారిటబుల్ ట్రస్టు అధినేత శ్రీ లక్ష్మీ పీఎం రావు రెండు లక్షలా పదహారు వేలు ఆర్దిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మునిగిరీష్, డాక్టర్లు జనార్దన్ రెడ్డి, రోహిణి,అసిస్టెంట్ గవర్నర్ రామ స్వరూప్, నాశిన నాగులు, గిరిబాబు, వాసుగౌడ్, ఎల్లసిరి గోపాల్ రెడ్డి,శ్రీకంటి రామ్మోహన్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్‌లో చిత్తూరు జిల్లాలో పుంగనూరు మున్సిపాలిటీకిమొదటి స్థానం



**పుంగనూరు, మేజర్ న్యూస్:** స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-25లో ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టాత్మక అవార్డులు సాధించడంలో పుంగనూరుకు రాష్ట్రంలో 7వ స్థానం సాధించి అందరినీ ఆశ్చర్యపరిచింది కార్పొరేషన్ లకు దీటుగా మున్సిపాలిటీ లలో మొదటి ర్యాంక్ సాధించి పరిశుభ్రమైన పట్టణంగా మహా నగరాలకు దీటుగా నిలిచిందని గురువారం మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి తెలిపారు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ వారి ఆధ్వర్యంలో నేడు విడుదల ఐనా ర్యాంక్ ల జాభితలలో పుంగనూరు కు జిల్లా లో మొదటి స్థానం రావడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు దీనికి కారణం అయినా మున్సిపల్ కార్మిక దేవుళ్ళకు, అధికారులకు, ప్రజలకు కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు.

## తిరుపతిలో మినిస్టర్ వైట్ 48వ స్టోర్, ఓట్టో 82వ స్టోర్ ప్రారంభం

**- విచ్చేసిన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ , సీఈఓ పోతిరాజ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి**



**తిరుపతి ప్రతినిధి మేజర్‌న్యూస్ :** తిరుపతిలో చెన్నైకి చెందిన ప్రముఖ భారతీయ బ్రాండ్ మినిస్టర్ వైట్ భారతదేశంలో ధోతీలను ధరించే సంప్రదాయాన్ని పునరుద్ధరిస్తూ తన 48వ ఎక్స్‌క్లూసివ్ బ్రాండ్ ఔట్‌లెట్ (ఈబీఓ)ను తిరుపతి గాంధీ రోడ్డులో ప్రారంభించింది. దీంతో నగరంలో ఈ స్టోర్ల సంఖ్య రెండుకు చేరింది. అదేవిధంగా, నగరంలోని ఎయిర్ బైపాస్ రోడ్డులో ఇదే సంస్థకు చెందిన ఓట్టో మెన్స్ వేర్ స్టోర్ ను బుధవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ %ఌ% సీఈఓ పోతిరాజ్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుతం మినిస్టర్ వైట్ బ్రాండ్ దేశవ్యాప్తంగా 5,000కి పైగా మల్టీ-బ్రాండ్ ఔట్‌లెట్‌ల (ఎంబీఓలు) ద్వారా రిటైల్ విక్రయాలు చేస్తోంది. 2026-27 ఆర్ధిక సంవత్సరం నాటికి 100 ఈబీఓలను స్థాపించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా మినిస్టర్ వైట్ బ్రాండ్‌కు చెందిన ఒట్టో క్లోతింగ్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ పోతిరాజ్ మాట్లాడుతూ, రెండేళ్ళుగా ఎయిర్ బైపాస్ రోడ్డులోని తమ మొదటి స్టోర్ ద్వారా తిరుపతిలో ఎంతో ఆదరణ లభించిందన్నారు ఆ ప్రోత్సాహంతోనే గాంధీ రోడ్డులో రెండో స్టోర్‌ను ప్రారంభించామని తెలిపారు. తమకు అండగా నిలిచిన వినియోగదారులకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. మినిస్టర్ వైట్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సురేష్ రామసుబ్రమణియం మాట్లాడుతూ సంప్రదాయ దుస్తుల రంగంలో వినియోగదారుల విభిన్న అవసరాలకు అనుగుణంగా ట్రెండీ, ఫ్యాషనబుల్ శ్రేణిని అందిస్తున్నామని చెప్పారు అన్ని వయసుల వారికి, వివిధ సందర్భాలకు సరిపోయే షర్ట్‌లు, ధోతీల కాంబో-ప్యాక్‌లు, క్యాజువల్, పండుగలకు సరిపోయే కుర్తాలు, ఫాబ్రిక్ మెటీరియల్స్ ను అందిస్తోందన్నారువెస్ట్‌లు బ్రీఫ్‌లు పిల్లల దుస్తులను కూడా అందిస్తోందని చెప్పారు. తమిళనాడు, పుదుచ్చేరిలో 32 స్టోర్‌లు, ఆంధ్రప్రదేశ్‌లో 6, తెలంగాణ, కర్ణాటకలో 4 కేరళలో ఒక స్టోర్ ఉన్నాయని వివరించారు. ఈ బ్రాండ్ ఈ ఏడాది ఉత్తర భారతదేశంలో విస్తరించాలని ప్రణాళికలు రూపొందిస్తోందని, యూఎస్ఏ, యూకే, మిడిల్ ఈస్ట్, ఆగ్నేయాసియాలోని భారతీయ జనాభా ఉన్న అంతర్జాతీయ మార్కెట్‌లలో విస్తరణ కోసం ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. ఓట్టో చీఫ్ బిజినెస్ ఆఫీసర్ శ్రీమతి వర్ష పోతి శివశంకరన్ మాట్లాడుతూ ఓట్టో బ్రాండ్ స్టైలిష్, సౌకర్యవంతమైన పురుషుల దుస్తుల శ్రేణితో లక్షలాది వినియోగదారులను ఆకర్షిస్తోందన్నారు. పాన్-ఇండియా సినిమా నటుడు దుల్కర్ సల్మాన్ దశాబ్ద కాలంగా తమ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నట్టు తెలిపారు.

## కూటమి పాలనలోని పట్టణంలో ప్రజలు. ప్రజా సమస్యలు పరిష్కారం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజక వర్గం శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలతో పట్టణం 6,10 ,11 వార్డులలో సచివాల యం ఇరిగేషన్ క్వార్టర్స్, లలో పి 4 కార్యక్రమంలో బంగారు కుటుంబం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన విధానంతో కూటమి ప్రభుత్వం చేపట్టిన పి 4 అభివృద్ధి కార్యక్రమాలు గురించి ప్రజలకు వివరించారు. ఈ వార్డు లొ తల్లికి వందనం ప్రతి ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి డబ్బులు వచ్చాయని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి మహిళలు ధన్యవాదాలు తెలిపారు. కొత్తపేట బాలికల ఉన్నత పాఠశాల వద్ద మా పిల్లలకు విద్యార్థులతో కొంత మంది ఆకతాయిలు ఈవ్ టీజింగ్ చేస్తున్నారు అని మహిళలు తెలిపారు. వెంటనే షాకీరాలి ఎమ్మెల్యేతో వన్ టౌన్ సిఐ గోపితో మాట్లాడారు వెంటనే సిఐ గోపి అక్కడకి పోలీస్ సిబ్బంది నీ పంపారు. సమస్యను తెలియజేసి స్కూల్ వద్ద పికెటింగ్ ద్వారా ఏర్పాటు చేశారు. కొంతమంది డాక్రా మహిళలు. ఆర్పీలు వార్డ్ లలో సమైక్య. డ్వాక్రా గ్రూపులు నడుపుటకు ఒక ప్రదేశాన్ని చూపాలని కోరారు. ఆ సమస్యను బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి చెప్పి పరిష్కరిస్తా మని. మహిళా గ్రూపు సభ్యులకు చెప్పడం జరిగింది. టిడ్కో ఇల్లులు త్వరగా ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా పరిష్కరిస్తామని వార్డు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో. తెలుగుదేశం నాయకులు. రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి. షాకిర్ అలీ. టౌన్ బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ ఖాదర్ బాషా. 73 వ బూత్ ఇంచార్జ్ లోకేష్. పదో వార్డు నాయకులు. మస్తాన్ మధుసూదన్ రావు. రమేష్. 6వ వార్డు నాయకులు మున రాజా యాదవ్. తీర్థం వెంకటేశులు మరియు సచివాలయ సిబ్బంది. మునిసిపల్ అధికారులలో పెద్ద ఎత్తున వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## ప్రేమ జంటకు వివాహం చేసిన రొంపిచెర్ల పోలీసులు

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** ప్రేమ జంటకు పోలీసులు వివాహం చేసిన సంఘటన రొంపిచెర్ల పోలీస్ స్టేషన్ లో గురువారం జరిగింది. సీఐ సూర్యనారాయణ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... అన్నమయ్య జిల్లా, కె.వి పల్లి మండలం, మహల్ రాజ్ పల్లె కు చెందిన జి.వంశీ (24), నందిని (19) ఇరువురు ప్రేమించుకున్నారు. అయితే వీరి పెళ్లికి పెద్దలు ఒప్పుకోక లేకపోవడంతో ద్విచక్ర వాహనంలో బుధవారం సాయంత్రం రొంపిచెర్ల వైపుగా వారు పారిపోతుండగా గుర్తించారు. అదే సమయంలో కల్లూరు సర్కిల్ సీఐ సూర్యనారాయణ, రొంపిచెర్ల ఎస్ఐ సుబ్బారెడ్డి వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానం వచ్చి వాహనాన్ని ఆపి విచారించారు. దీంతో అసలు విషయం తెలిసింది. తాము ప్రేమించు కున్నామని, పెళ్లి చేసుకునేందుకు వెళున్నామని పోలీసులకు తెలియజేశారు. దీంతో పోలీసులు ఇరువురి తల్లిదండ్రులను పిలిపించి, విచారించారు. ఇద్దరు మేజర్ లు కావడంతో పోలీస్ స్టేషన్ లోనే పూలదండలు మార్చి వివాహం చేశారు. అనంతరం కె.వి.పల్లి పోలీసులకు అప్పగించారు. ప్రేమికులకు రక్షణ కల్పించాలని సీఐ సూచించారు.

## రోడ్డు ప్రమాదాలను నివారించాలి



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల మండలం లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను ప్రజలు నివారించాలని కల్లూరు సీఐ సూర్యనారాయణ అన్నారు. ఆయన గురువారం రొంపిచెర్ల సర్కిల్ లో ప్రజలకు, వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. మదనపల్లి - తిరుపతి జాతీయ రహదారిలో రోడ్డు ప్రమాదాలు రోజు రోజుకు పెరుగుతున్నాయని అన్నారు. వాహనాలు నడిపేవారు జాగ్రత్తగా నడపాలన్నారు. గత 45 రోజులుగా నలుగురు రోడ్డు ప్రమాదంలో చనిపోయారని తెలిపారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే రూ.25 వేల జరిమానాలతో పాటు, ఆరు నెలలు జైలు శిక్ష విధిస్తామని తెలిపారు. అలాగే మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులకు మీద కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే వారికి రూ. 10 వేలు జరిమాన ఉంటుందన్నారు. ఎక్కడబడితే అక్కడ మద్యం సేవించరాదు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రొంపిచెర్లలో యువకులు ఎక్కడపడితే అక్కడ మద్యం సేవిస్తున్నారని, పద్ధతి మార్చుకోవాలని, ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. మండలంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సూచించారు. అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. యువత వారి పద్ధతులు మార్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుబ్బారెడ్డి, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థ రహిత రైల్వేస్టేషన్‌గా తిరుపతి

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి స్టేషన్‌ను వ్యర్థ రహితంగా తీర్చిదిద్దేందుకు తగిన చర్యలు తీసుకోవాలని స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ నిర్ణయం తీసుకుంది. గురువారం స్టేషన్ మేనేజర్ చిన్నప రెడ్డి అధ్యక్షతన జరిగిన కమిటీ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. రైల్వే స్టేషన్ నుండి ప్రధాన ప్రాంతాలకు స్పష్టమైన దిశా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సమావేశంలో తీర్మానించారు. ప్రైవేట్ ట్రావెల్స్ ఏజెంట్ల దందాను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు సూచించారు. తిరుపతి నుండి మరిన్ని స్టేషన్లకు రైలు మార్గాలను విస్తరించాలని, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు తగిన చర్యలు చేపట్టాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో చీఫ్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ మురళీ కృష్ణ, డివిజనల్ రైల్వే కమిటీ సభ్యుడు సాకం కృష్ణమూర్తి, కమిటీ సభ్యులు వై.ఎస్.బాబు, డా. ఎన్.బి.హర్షవర్ధన్ రెడ్డి, ఎస్. ముబారక్ బాషా, బి.సప్తగిరి రాజు, ఎన్.యువరాజులు నాయుడు, సాకం జయప్రసాద్, కె.గిరిజ, ఎస్.నోముశంకర్ పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):**



కార్వేటినగరం మండలం ముక్కరవానిపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న దాసరినత్తం గ్రామం నుండి జ్ఞాన ప్రకాష్ మూడో వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు తండ్రి లోకనాథం నాయుడు గుణవతి ఎంపీపీ లతా బాలాజీ నాయుడు. పురంధర్, రుక్కబాబు, గోవిందు నాయుడు, మురళీకృష్ణ రెడ్డి, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రకాష్ వృద్ధులు పాల్గొనడం జరిగినది.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ వద్ద ప్రతిరోజు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు ఆన్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాయల్ చెరువు, లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్, కోశాధికారి గౌతమ్ రాజు, ఉప కోసాధికారి చిరంజీవి రెడ్డి భక్తులు కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సహకార సంఘాల పర్సన్ ఇన్‌చార్జ్‌లకు అభినందనలు



**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని సహకార సంఘాలకు పర్సన్ ఇన్‌చార్జ్‌లుగా నియమించిన నాయకులకు సర్వత్రా అభినందనలు తెలియచేస్తున్నారు. చిల్లకూరు మండలం తిప్పగుంటపాళెం పిఎసిఎస్ పర్సన్ ఇన్‌చార్జ్‌గా ఎంపికైన మండలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి ఎన్నికైన శుభ సందర్భంగా తొణుకుమాల సర్పంచ్ తివిక్రమ్, మండల బిసి నాయకులు మేకల కుమార్ ఉప సర్పంచ్ భాస్కర్. కోలాల మణి తదితరులు మర్యాద పూర్వకంగా కలిసిఅభినందించారు. అదే విధంగా బూధనం పిఎసిఎస్ ఛైర్‌పర్సన్ పెజ్జాయి ప్రవీణఖుమార్‌రెడ్డికి స్థానిక నాయకులు, తెలుగుదేశం నాయకులు అభినందనలు తెలిపారు. గూడూరు 24వ సొసైటీ పాలక వర్గం బాధ్యులు కరుణాకర్‌రెడ్డి, కమిటీ సబ్యులకు అభినందనలు తెలియచేస్తున్నారు.

## రోజా.. కాణిపాకంలో ప్రమాణం చేస్తావా? ఎమ్మెల్యే భాను సవాల్

**నగరి, మేజర్ న్యూస్:** దొంగే దొంగ అన్నట్లుగా మాజీ మంత్రి రోజా వ్యవహరిస్తున్నారని నగరి నియోజకవర్గ శాసనసభ్యుడు గాలి భానుప్రకాశ్ మండిపడ్డారు. ఇసుక అక్రమ రవాణాపై రోజా చేసిన వ్యాఖ్యలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. 'వైసీపీ కౌన్సిలర్, నాయకులు ఇసుక తరలిస్తున్నారు. నా ఆదేశాలతోనే పోలీసులు వారిని పట్టుకున్నారు. నేను ఎప్పుడైనా రడీ నన్ను టైం చెప్ప మంటరా లేదా రోజా టైం చెబితే నేనూ కాణిపాకం వస్తా. ఇసుక అక్రమ రవాణాలో ఆమెకు, ఆమె కుటుంబానికి సంబంధం లేదని ఆమె కూడా ప్రమాణం చేయగలదా?' అని నగరి నియోజకవర్గ శాసన సభ్యుడు గాలి భాను ప్రకాష్ సవాల్ చేశారు.



## ఎర్రచందనం స్మగ్లర్ కు జామీను ఇచ్చిన వ్యక్తికి 6 నెలల జైలు శిక్ష లేదా రూ. 25 వేలు జరిమానా

**– జామీను ఇచ్చే వారు అప్రమత్తంగా ఉండాలని టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ హెచ్చరిక**

**తిరుపతి బ్యూరో,మేజర్‌న్యూస్ :** ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో ముద్దాయిలకి జామీను ఇచ్చి, ముద్దాయిలు హాజరు కాక పోవడంతో జామీను ఇచ్చిన వ్యక్తికి 6నెలల జైలు శిక్ష లేదా రూ. 25వేలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహామూర్తి తీర్పునిచ్చారు. ఎర్రచందనం అక్రమ రవాణా కేసు నెంబరు 08/2016లో కర్నాటకకు చెందిన ఆసీఫ్ ఆలీ షేక్ (34) అరెస్ట్ అయ్యాడు. అతనికి రేణిగుంట మండలానికి చెందిన కె. వెంకట రమణ జామీను ఇచ్చాడు. ముద్దాయి వాయిదాలకు హాజరు కాకపోవడంతో జామీను ఇచ్చిన వెంకటరమణ కు ఆరు నెలలు జైలు శిక్ష లేదా, రూ. 25 వేలు జరిమాన విధించారు. దీనిపై టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎర్రచందనం కేసుల్లో ముద్దాయిలకు జామీను ఇచ్చే ముందు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జామీను ఇచ్చి జైలు పాలు కావద్దని హెచ్చరించారు.

# తిరుపతి ఐఐటీలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**



శ్రీకాళహస్తి నియోజకవర్గం తిరుపతి ఐఐటీలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ను కేంద్ర ఆహార శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్ వర్చువల్ పద్ధతిలో ప్రారంభోత్సవం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ భవిష్యత్తు తరాలు ఆహార కొరత తీర్చే విధంగా ఫుడ్ ప్రాసెసింగ్ తో పంటలు వృధా కాకుండా రైతులకు లాభాలు చేకూరే విధంగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. మెట్ట ప్రాంతమైన రాయలసీమకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లు ఆవశ్యమని, రాష్ట్ర జిడిపిలో పండ్ల ఉత్పత్తులు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. తిరుపతి ఐఐటీ కళాశాలలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ వారికి స్వాగతం పలికి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ఆహార శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్ వర్చువల్ పద్ధతిలో ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత దేశంలో ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీతో ఆహార ఉత్పత్తులను వ్యర్థం కాకుండా రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించే విధంగా కృషి జరుగుతుందని వివరించారు. భావితరాలు ఆహార కొరత తీర్చడానికి ఫుడ్ టెక్నాలజీ ఎంతో దోహదపడుతుందన్నారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మెట్ట ప్రాంతాలైన రాయలసీమ జిల్లాల్లో పండ్లు ఉత్పత్తులు, వాటి నిల్వ, మార్కెటింగ్ సౌకర్యాలు మెరుగుపడాలంటే ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ ఆవశ్యం అన్నారు. నేడు రాష్ట్ర జిడిపిలో హార్టికల్చర్ ప్రధాన భూమిక ని వివరించారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా పంట ఉత్పత్తుల ను వ్యర్థం కాకుండా చేసి మార్కెటింగ్ చేయడం ఎంతో అవసరం అన్నారు. తిరుపతి డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ టెక్నాలజీని వినియోగించుకుంటూ పంట ఉత్పత్తులను చెడిపోకుండా నిలువ చేసుకోవడం వాటిని వివిధ అవసరాలకు నియోగించుకునే విధంగా తయారు చేసుకోవడంలో ఫుడ్ టెక్నాలజీ భవిష్యత్తు అవసరాలకు ఎంతో ఉపయోగకరమని వివరించారు.

# ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలోనే సుపరిపాలన

**- ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తాం..**
**- సీఎం చంద్రబాబుతోనే అభివృద్ధి,సంక్షేమం సాధ్యం**
**- ఎమ్మెల్యే నెలవల డా.విజయశ్రీ..**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం సుపరిపాలన సాధ్యమని,సులూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు..గురువారం తిరుపతి జిల్లా నాయుడుపేట మండలంలోని మేనకూరు, భీమవరం, ద్వారకాపురం, మాబాక, తిమ్మాజి కండ్రిగ,వద్దిగుంట కండ్రిగ, గ్రామాల పంచాయతీలలో ఏడాది కావడంతో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేసి ఎమ్మెల్యే విజయ శ్రీ ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ శ్రీ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా మొదటి ఏడాదిలో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల కోసం చేపట్టిన పలు సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది..రాష్ట్ర ప్రభుత్వం అమలు



చేస్తున్న సంక్షేమ పథకాలను,తల్లికి వందనం,ఏడాదికి మూడు సిలిండర్లు,ఎన్టీఆర్ భరోసా,సామాజిక పెన్షన్లు, వికలాంగులకు,కిడ్నీ వ్యాధిగ్రస్తులకు,క్రమం తప్పకుండా1వ తేదీ సచివాలయం సిబ్బంది తెల్లవారుజామున ఇంటి వద్దకు వెళ్లి అందజేస్తున్నామని అన్నారు.. ఆగస్టు 15వ తేదీన జిల్లాలో మహిళలు తిరిగెందుకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నారని అన్నారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం. మాట్లాడుతూ మేనకూరు నుండి భీమవరం వరకు 1కోటి రూపాయల నిధులతో తారు రోడ్డు నిర్మాణం చేపట్టి, భీమవరం లో ఉన్న స్మశాన వాటికకు వెళ్లేందుకు సిసీ రోడ్డు నిర్మాణానికి 50 లక్షల రూపాయలు నిధులను ఏర్పాటు చేయడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మండల అధ్యక్షులు సన్నారెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి,నాయుడుపేట మండల జడ్పీటిసి కట్టా జ్యోతి రెడ్డి,మాజీ జెడ్పీటిసి శ్రీరాంప్రసాద్,మేనకూరు ఎంపీటీసీ చెన్నకేశవులు,కట్ట రమణారెడ్డి, తిరుపతి జిల్లా కార్యదర్శి మొండెం బాబు,పెల్లకూరు మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య,టిడిపి సీనియర్ యువ నాయకులు గాలి రాజేష్ నాయుడు,పార్ధ సారథి,గుడ్లూరు ప్రభాకర్ నాయుడు, మహిళా నాయకులు కన్నెమ్మ,హైమావతి,తిమ్మాజీ కండ్రిగ మాజీ సర్పంచ్ ప ల్లేటి రమణయ్య,గుడ్లూరు ప్రసాద్ నాయుడు,భీమవరం గోను బాబు, మేనకూరు నల్లు కసూరయ్య, బందిలి లక్ష్మి ,అధికారులు తహసిల్దార్ రాజేంద్ర,ఎంఈఓ మునిరత్నం-2,అగ్రికల్చర్ ఏఈ గణేష్,హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, రూరల్ విద్యుత్ ఏఈ హరికృష్ణ, పోలీస్ అధి కారులు అర్బన్ సిఐ బాబి, పోలీస్ సిబ్బంది,టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు..

# డిగ్రీ విద్యను సర్వనాశం చేశారు : ఏఐఎస్ఎఫ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఉన్నత విద్యామండలి డిగ్రీ విద్యను సర్వ నాశనం చేశారని, ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి శివారెడ్డి కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ మేరకు గురువారం గంధము లేని శివయ్య భవన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటర్ ఫలితాలు వచ్చి మూడు నెలలు గడిచిన తర్వాత డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు ఎట్టకేలకు ఉన్నత విద్యాశాఖ ప్రొసీడింగ్స్ ఇచ్చారన్నారు. అయితే సిలబస్, విధివిధానాలు, కోర్సులు, కళాశాల అఫిలియేషన్స్, ఫీజులు గురించి ప్రస్తావన చేయకుండా రాత్రికి రాత్రే జీవోను ఉన్నత విద్యా మండలి ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ ఎవరికోసం ఇచ్చారని మండిపడ్డారు. డిగ్రీలో డబుల్ మేజర్ సబ్జెక్టు విధానం కావాలని విద్యార్థులు ఉపాధ్యాయ సంఘాలు, లెక్చరర్లు, విద్యార్థి సంఘాలు, మేధావులు ప్రభుత్వానికి ఉన్నత విద్యాశాఖ అధికారులకు అనేకసార్లు మొరపెట్టుకున్న సింగల్ మేజర్ సబ్జెక్టుకు ఆమోదించారని ప్రశ్నించారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ డిగ్రీ విద్యా విధానంలో సమూలు మార్పులు చేస్తామని డబుల్ మేజర్ సబ్జెక్టు విధానం తీసుకొస్తామని చెప్పి నేడు మాట మార్చారని మండిపడ్డారు. ఆధార్ కార్డుతో అడ్మిషన్లకు ధరఖాస్తు చేసుకోవాలని చెప్పడంతో విద్యార్థులు అనేక మంది ఇబ్బంది పడుతున్నారని తక్షణమే ఆన్లైన్ విధానాన్ని రద్దు చేసి ఆఫ్లైన్ విధానాన్ని తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమానికి సన్నద్ధం అమవుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి నగర అధ్యక్షులు హరికృష్ణ, కార్యదర్శి వినయ్ కుమార్, నాయకులు అశోక్, సిద్దు పాల్గొన్నారు.



# దేవాదాయ శాఖ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

**చిత్తూరు జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చిట్టెమ్మ**



**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** దేవాదాయ శాఖ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని చిత్తూరు జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చిట్టెమ్మ పేర్కొన్నారు. గురువారం దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిట్టెమ్మ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 8,770 ఎకరాల దేవాదాయ శాఖ భూములు ఉన్నాయని, అందులో 1, 343 ఎకరాల భూమి ఆక్రమణకు గురైందని, వీటిని గుర్తించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 2023వ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 60 ద్వారా ఆలయాల భూములు పరిరక్షించడానికి నూతన కమిటీని ఏర్పాటు చేసిందని, ఈ కమిటీలు సభ్యులుజిల్లా స్థాయి ఇంటర్‌డిపార్టమెంటల్ కమిటీ సభ్యులు గా జిల్లా కలెక్టర్ ఛైర్మన్ గా ఉంటూ జిల్లా పోలీస్ అధికారి, జాయింట్ కలెక్టర్, జిల్లా ఎండౌమెంట్స్ అధికారి అసిస్టెంట్ కమిషనర్ సభ్య కార్యదర్శి,జిల్లా రెవెన్యూ అధికారి, ఆర్డిఓ,మునిసిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి,ఆర్ అండ్ బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,అసిస్టెంట్ డైరెక్టర్ (ల్యాండ్ రికార్డ్స్) జిల్లా రిజిస్ట్రార్ సభ్యులు గా ఉంటారని, దేవాలయం భూమిని వేలంలో లీజుకు ఇవ్వాలన్నారు. భూములను గుర్తించిన పిదప వాటిని లీజుకు ఇవ్వడం ద్వారా దేవాలయ ఆర్థిక స్థితి మెరుగు మెరుగుపడుతుందని తెలిపారు. ఐ.వి.ఆర్ సర్వే ద్వారా దేవాలయాలలో భక్తులకు అందజేస్తున్న సేవల పై ప్రత్యేక సర్వే నిర్వహించడం జరుగుతుందని దీని ద్వారా దేవాలయాలకు గ్రేడింగ్ నిర్వహించబడుతుందని అన్నారు.

# చంద్రబాబు మేనిఫెస్టో ను గుర్తు చేస్తూ వైసిపి కార్యచరణ



తొట్టంబేడు మేజర్ న్యూస్: చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు మేనిఫెస్టోను గుర్తుచేస్తూ వైయస్సార్ పార్టీ కార్యచరణ కార్యక్రమం చేస్తున్నమని వైయస్సార్ పార్టీ నేత వన్నం వాసుదేవ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణం సరస్వతి ఆడిటోరియంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుబంధ విభాగాలు కమిటీ సభ్యులు విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తారు, ఈ సమావేశం శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం పాల్గొంటారని, ఉమ్మడి జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి నియోజకవర్గం శ్రీకాళహస్తి మండలం, ఏర్పేడు మండలం, తొట్టంబేడు మండలం,రేణిగుంట మండలంవై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు, మహిళల అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు తప్పకుండా హాజరుకావాలని ఉన్నం వాసుదేవ నాయుడు పిలుపునిచ్చారు.

## తొట్టంబేడు ఎస్సై కి సన్మానం



**తొట్టంబేడు మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలం ఎస్సై రామాంజనేయులను గురువారం వైయస్సార్సీపీ అధ్యక్షులు డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతన ఎస్సైని సన్మానించిన వినోద్ కుమార్ నాయుడు



**ఓజిలి, మేజర్ న్యూస్:** నూతనంగా విధుల్లో చేరిన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై కుర్రా శ్రీకాంత్ ను గురువారం ఓజిలి పోలీస్ స్టేషన్లో గుర్రం కొండ గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలుతెలియజేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు న్యాయం చేసే విధంగా సహకరించాలని కోరారు.మండలంలో శాంతి భద్రతలను కాపాడుటకు మావంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.

# ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవా



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం ఎంఎస్ఎస్ఈ పార్కులు, స్వర్ణ ఆంధ్ర, పీ4 ఫౌండేషన్, సానుకూల ప్రజా అవగాహన, స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర, ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన, తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.గురువారం మధ్యాహ్నం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాదరి ,అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ కె. విజయానంద్ మాట్లాడుతూ ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గం లోనూ ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసేందుకు భూములను గుర్తించాలని, రోడ్లు, పరిశ్రమల ఏర్పాటుకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నూరుశాతం అమలు చేసి ప్రజలనుండి సానుకూల అభిప్రాయాలు కలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పట్టణాలు, గ్రామాలూ పరిశుభ్రం ఉండేలా చూడాలని, నిత్యా జీవితంలో ప్లాస్టిక్ వినియోగం ముఖ్యంగా సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం కారణంగా ఆరోగ్యంపై కలిగించే దుష్ప్రభాలపై ప్రజలకు అవగాహన కలిగించి, ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేదించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో తీసుకుంటున్న చర్యలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సీఎస్ విజయానంద్ కు తెలియజేస్తూ జిల్లాలోని ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నగిరి, కుప్పం, జీడీ నెల్లూరు, నియోజకవర్గాలలో%మీవీజు% ప్రత్యేక పార్కులు ఏర్పాటు చేస్తున్నామని ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకంలో జిల్లాలోని కొన్ని గ్రామాల పనులలో స్థానిక అవసరాల ననుసరించి కొన్ని పనులు మార్పులు చేసిప్రతిపాదనలురూపొందించామని, వాటినిత్వరితగతినపూర్తిచేస్తామన్నారు. పీ4 కేవలం దాతృత్వ కార్యక్రమం కాదని, గ్రామాలు స్వయం సమృద్ధిని సాధించి, స్వయంగా ఇతర గ్రామాలకు సహాయపడే శాశ్వత సామాజిక ఉద్యమంగా భావించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పలమనేరుకు జాతీయస్థాయిలో 386వ ర్యాంకు

**పలమనేరు మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ సర్వేక్ష స్ 2024-25 సంవత్సరమునకు సంబంధించి పలమనేరు పురపాలక సంఘం నందు పారిశుద్ధ్య కార్యక్రమంలో ప్రతిభ కనపరిచినందుకుగాను పలమనేరు పురపాలక సంఘం మునకు జాతీయస్థాయిలో386వ ర్యాంకు, రాష్ట్రస్థాయిలో 13వ ర్యాంకు కైవసం చేసుకుందని గురువారం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నివేదికలో తెలిపారు. పలమనేరు పురపాలక సంఘంలో అవలంబిస్తున్న వివిధ కార్యక్రమాలు తడి చెత్తను పొడి చెత్తను ఇంటి వద్దనే విడివిడిగా సేకరించుట వ్యర్థాలను క్రమ పద్ధతిలో వేరు చేయుట నిర్వహించుట నీటి వనరుల భద్రత వంటివి దోహదపడ్డాయని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి తెలిపారు. ఇందుకు కృషి చేసిన పారిశుద్ధ్య కార్మికులను ప్రత్యేకంగా అభినందించారు. 124 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు తో పాటు పలమనేరు మొదటి స్థానం రావడానికి కృషి చేస్తానని తెలిపారు. పట్టణ ప్రజలను ఉద్దేశిస్తూ ప్రతి ఒక్కరు విధిగా పరిసరాల పరిశుభ్రత పాటించాలని చెత్తను తప్పకుండా పారిశుద్ధ్య కార్మికులకు అందిస్తూ పరిశుభ్రత పలమనేరుకై సహకరించాలని తెలిపారు.



# శిథిల వ్యవస్థలో సహజ ఎరువుల కంపోస్ట్ కేంద్రం స్పందించని అధికారులు

**కె వి బి పురం మేజర్ న్యూస్:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్వం తెలుగుదేశం ప్రభుత్వం లో చేపట్టిన సహజ ఎరువుల కంపోస్ట్ కేంద్రం శిధిలావస్థకు చేరటం గమనహార్హం అని కే వి బి పురం గ్రామ ప్రజలు వాపోతున్నారు.సహజ ఎరువుల కంపోస్ట్ కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉండేదని వ్యర్ధాలను తీసుకొచ్చి అక్కడ వేయటం చాలా సౌకర్యంగా ఉండిందని

ఇప్పుడు ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగావ్యర్థాలను

వేస్తున్నారని గ్రామ ప్రజలు చెప్పడం జరిగింది. అయినా మెయింటెనెన్స్ లేక సహజ ఎరువుల కంపోస్టు కేంద్రం శిథిలావస్థకు రావడం బాధాకరమని గ్రామ ప్రజలు వాపోయారు. సహజ ఎరువుల కంపోస్టు కేంద్రం మండల కేంద్రంలో రహదారి పక్కనే ఉండి ప్రతిరోజు ఈ రహదారి మీద ప్రభుత్వ అధికారులు తిరుగుతూ ఒక్క అధికారి కూడా



స్పందించకపోవడం గమనార్హం అని గ్రామ ప్రజలు చెప్పడం జరిగింది. మండల కేంద్రంలోనే ఇలాగ ఉంటే మారుమూల ప్రాంతాల్లో ఇంకా చాలా దయనీయంగా ఉంటుందేమోనని చెప్పడం జరిగింది . ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇంత శిథిలావస్థకు చేరేవరకు కూడా ఏ ఒక్క అధికారి స్పందించలేదని గ్రామ ప్రజలు చెప్పడం జరిగింది. ఇకనైనా ప్రతి ఒక్క ప్రభుత్వ ఆస్తులను అధికారు పరిరక్షించాలని అలాగే ఏదైనా మరమ్మత్తులు ఉంటే ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి త్వరగతిన పరిష్కరించేలా అధికారులు చొరవ చూపాలని కేవీబీ పురం మండల ప్రజలు కోరడం జరిగింది.

# దూర విద్యా విధానానికి శ్రీకారం/ఎంఈఓ లీలారాణి



**పలమనేరు మేజర్ న్యూస్** ఏపీ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం దూరవిద్య విధానానికి శ్రీకారం పాఠశాలలో చదువుకునే అవకాశం లేని బాలబాలికలకు, వయోజనులకు విద్యను అందించుటకై దేశంలోనే ప్రథమంగా 1991వసంవత్సరంలో ఏపీ రాష్ట్రంలో ఏ.పీ ఓపెన్ స్కూల్ దూర విద్యా విధానాన్ని ప్రారంభించింది. విద్యా సంవత్సరంలో ఈ విధానం ద్వారా నూతనంగా ఎస్ఎస్సి కోర్సును ఇంటర్మీడియట్ కోర్సులు ప్రవేశపెట్టబడింది. ఈ సందర్భంగా పలమనేరు మండలం స్థానిక గవర్నమెంట్ హై స్కూల్ పాఠశాలలో మండలంలోని అందరి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులకు సిఆర్పిలకు మండల విద్యాశాఖ అధికారులు పి. లీలారాణి, బాల సుబ్రమణ్యం, ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చదువుకు దూరమైన వారికి ,బడి మధ్యలో మానేసిన వారికి ఎస్ఎస్సిలో ఫెయిల్ అయిన వారికి 14 సంవత్సరంలో నిండి చదవగలిగిన పరిజ్ఞానం కలిగి ఎటువంటి విద్యార్థులు లేనప్పటికీ ఆగస్టు 31 2025 నాటికి 10వ తరగతి పరీక్షలకు అర్హత కలిగి ఉండాలని అదేవిధంగా ఇంటర్మీడియట్ గాను 10వ తరగతి పూర్తి చేసి ఆగస్టు 31 2025 నాటికి 15 సంవత్సరంలో ఉండిన వారందరికీ ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశం ఈ దూర విద్యా విధానం ద్వారా అవకాశం ప్రభుత్వం కల్పిస్తున్నది. కావున ఈ మంచి అవకాశాన్ని వినియోగించుకోవాలని సెలవు దినాల్లో మాత్రమే తరగతులు నిర్వహించబడతాయి. ఇష్టమైన 5 సబ్జెక్టులలో కోర్సు పూర్తి చేయవచ్చు ఉచిత పాఠ్య పుస్తకాలు లేక సులభమైన అభ్యసన సామాగ్రి అభ్యాసకుల ఇంటికి పంపించబడును. మహిళలు ఎస్సీ ఎస్టీ బి.సి మైనారిటీలు దివ్యాంగులు ట్రాన్స్ జెండర్లు,మాజీ సైనికు ఉద్యోగులకు కూడా రాయితీ ఇవ్వబడుతుంది.తెలుగు ఇంగ్లీష్ ఉర్దూ ఉంటాయి. కోర్సు కాల వ్యవధి 10వ తరగతికి ఒక సంవత్సరం ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలు ఉంటాయని అడ్మిషన్ ఫీజు జనరల్ కేటగిరీకి పురుషులకు 1.300 ఇతరులు అనగా మహిళలు ఎస్టీ ఎస్టీ బీసీ మైనార్టీలకు దివ్యాంగులకు కాన్సర్లకు ఎక్స్ సర్వీస్ మెన్ లకు 900 రూపాయలను ప్రభుత్వం నిర్ణయించింది. ఇంటర్మీడియట్ విషయానికి వస్తే జనరల్ కేటగిరీ పురుషులకు 1.400 ఇతరులు అనగా వెనుకబడిన వర్గాలకు ఎస్టి బీసీలకు దివ్యాంగులకు ట్రాన్స్జెంటర్లు ఎక్స్ సర్వీస్ మెన్ లకు 1.100 రూపాయలు ప్రభుత్వం నిర్ణయించడమైనది. 150 రూపాయలు ప్రాక్టికల్స్ కలిగిన పెద్ద సబ్జెక్టుకు అదనంగా100 రూపాయలు అవుతుందని తెలిపారు. ఏపీ ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ గా గుర్తించిన గవర్నమెంట్ పాఠశాల జూనియర్ కళాశాల యందు సెలవు రోజులలో అభ్యాసకులకు 30 ముఖాముఖి తరగతులు నిర్వహించబడిన షెడ్యూల్ ప్రకారం నిర్వహించబడతాయని తెలిపారు. ఇంటర్మీడియట్ సైన్స్ సబ్జెక్టుకు 24 ప్రాక్టికల్ తరగతులు నిర్వహించబడతాయని తెలిపారు. అదేవిధంగా 2025 -26 విద్యా సంవత్సరంలో ఏపీ ఓపెన్ స్కూల్ కోర్సులో ప్రవేశం పొందు ఆసక్తి కలిగిన విద్యార్థులకు లేదా వ్యక్తులకు అధ్యాపకులు స్వయంగా ఇంటర్నెట్ ద్వారా లేదా ఏదైనా ఏపీ ఆన్లైన్ కేంద్రాల ద్వారా లేదా గ్రామ వార్డు సచివాలయం ద్వారా ఎస్ఎస్సి నందు ప్రవేశిస్తూ నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి అభ్యాసకుడు వారి వ్యక్తిగత సెల్ నెంబర్ ఆధార్ నెంబర్ ప్రవేశ దరఖాస్తులు నమోదు చేయవలెను .అభ్యాసకుల ప్రవేశ నమోదుకు సంబంధించిన ఇతర సమాచారం కొరకు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించవలసినదిగా తెలిపారు.కోర్స్ డైరెక్టర్ షంషీర్ గవర్నమెంట్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఫోన్ నెంబర్ -8008600274, అసిస్టెంట్ కోస్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం, తెలుగు ప్రధాన అధ్యాపకులు గవర్నమెంట్ పాఠశాల పలమనేరు ఫోన్ నెంబర్ 70 32487652 తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్,షంషీర్ , నేతాజీ, సుజాత,,ఉర్దూ, ప్రధాన ఉపాధ్యాయులు సబ్జు సిఆర్పిలు డైరెక్టర్ సుబ్రహ్మణ్యం,తెలుగు ప్రధాన ప్రధాన అధ్యాపకులు గవర్నమెంట్ ఉన్నత పాఠశాల ఫోన్ నెంబర్ -70 324 87 652 సంప్రదించాలన్నారు.



## ఎన్‌సిసిలో ప్రవేశాలకు విద్యార్థులు ఎంపిక

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** చిన్న బజారు వీధిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం ఎన్సిసి మొదటి సంవత్సరం విద్యార్థులు ఎంపికలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి 5 ఆంధ్ర గర్ల్స్ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ అంజువాద్వా హాజరై ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. ఇందులో ఎన్సిసి జవాన్లు కైలాష్ చంద్రశేఖర్ విద్యార్థులకు దేహ పరీక్షలు చేశారు. ఈ ఎంపికలో ఎన్సిసి లో ప్రవేశానికి విద్యార్థులు అర్హత పొందారని తెలిపారు. అనంతరం ఎంపికైన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎన్సిసి అధికారిణి చీఫ్ ఆఫీసర్ సి.భారతి, 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులకు శివయ్య తీర్థ ప్రసాదాలు




**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన పి వి న్ మాధవ్ కి విజయవాడ పార్టీ కార్యాలయం నందు శ్రీకాళహస్తి జ్ఞాన ప్రసూనాంబ దేవి సమేత వాయు లింగేశ్వర స్వామి వారి తీర్ద ప్రసాదాలు బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ అందజేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ మాధవ్ ఎన్ డి ఏ కూటమితో కలిసి పార్టీని రాష్ట్ర అభివృద్ధిలో అదేవిదంగా పార్టీని, కార్యకర్తలను బూత్ స్థాయిలో పటిష్టం చేసి పార్టీని బలోపేతం చేసి కూటమిలో కార్యకర్తలకు న్యాయం చేసి వాళ్ల అభివృద్ధిలో పాలు పంచుకోవాలని కోరారు.

## ఘనంగా ప్రారంభమైన క్రీడా వార్షికోత్సవం



**కుప్పం, మేజర్ న్యూస్ :** కుప్పం పిఇఎస్ వైద్య కళాశాల క్రీడా ప్రాంగణంలో వార్షిక క్రీడక్షవాలను ఘనంగా ప్రారంభించారు. పి ఇ ఎస్ నర్సింగ్ కళాశాల తరఫున జరిగిన కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర్ అభిరామి అధ్యక్షత వహించారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభం చేసిన క్రీడోత్సవంలో మార్చ్ పాస్ట్, క్రీడా పతాక ఆవిష్కరణ వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ క్రీడలలో పాల్గొనడం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. క్రీడాకారులు రాగద్వేషాలకు అతీతంగా, క్రీడాక్షవంతో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధిపతులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డికి ఈ కేసుకి సంబంధం లేదు

**- డ్రైవర్ రాయుడు సోదరి కీర్తన**




**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** జనసేన పార్టీ ఇంచార్జ్ కోట వినుత డ్రైవరు మా అన్న శ్రీనివాసులు అలియాస్ రాయుడు హత్యకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఏటువంటి సంబంధం లేదని రాయుడు సోదరి కీర్తన ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాళహస్తి డిఎస్పీకి వినతిపత్రం ఇవ్వడానికి గురువారం కీర్తన రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా అన్న శ్రీనివాసులు అలియాస్ రాయుడు హత్యకు సుధీర్ రెడ్డికి సంబంధం లేదని తెలిపారు. అనవసరంగా ఎమ్మెల్యేని ఈ కేసులోకి లాగడం సమంజసం కాదని తెలిపారు. జనసేన పార్టీ నాయకులు కావాలని కేసును ఇతరులపై రుద్దే కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. పోలీసులు వాస్తవాలు తెలుసుకొని కేసులను నమోదు చేయాలని కోరారు. మాకు మా కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. పవన్ కళ్యాణ్ మాకు మా కుటుంబానికి న్యాయం చేయాలని. దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు.

## జూలై 20 నుండి 22వ తేదీ వరకు శ్రీ కోదండరామస్వామివారి పవిత్రోత్సవాలు

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయ పవిత్రోత్సవాలు జూలై 20 నుండి 22వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. జూలై 19న సాయంత్రం అంకురార్పణంతో ఈ ఉత్సవాలు ప్రారంభమవుతాయి.వైదిక సంప్రదాయం ప్రకారం జాతాశౌచం, మృతాశౌచం వంటి వేళల్లో ఆలయ ప్రవేశం నిషిద్ధం. అయినా యాత్రీకుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక దోషాలు జరుగుతుంటాయి. ఇలాంటి వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. పవిత్రోత్సవాల్లో భాగంగా మొదటిరోజు యాగశాలలో పవిత్ర ప్రతిష్ఠ, శయనాధివాసం, రెండో రోజు పవిత్ర సమర్పణ, యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. మూడో రోజు యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు ముగియనున్నాయి. ప్రతి రోజూ ఉదయం స్నపనతిరుమంజనం, సాయంత్రం తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు. గృహస్తులు(ఇద్దరు) రూ.500/- చెల్లించి పవిత్రోత్సవాల్లో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, చివరిరోజు ఒక పవిత్రం బహుమానంగా అందజేస్తారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## జూలై 19 నుండి 28వ వరకు శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయంలో ఆండాళ్ తిరువడిపురం ఉత్సవం

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో జూలై 19 నుండి 28వ తేదీ వరకు శ్రీ ఆండాళ్ అమ్మవారి తిరువడిపురం ఉత్సవం ఘనంగా జరుగనుంది. ఇందులో భాగంగా ఉత్సవ రోజుల్లో ఉదయం శ్రీ ఆండాళ్అమ్మవారికి తిరుమంజనం, సాయంత్రం ఆస్థానం నిర్వహిస్తారు. జూలై 28న శ్రీ ఆండాళ్ అమ్మవారి శాత్తుమొర సందర్భంగా ఉదయం 9.30 నుండి 10.30 గంటల వరకు శ్రీ గోవిందరాజస్వామివారు, శ్రీ ఆండాళ్ అమ్మవారి ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం 4 నుండి రాత్రి 8 గంటల వరకు శ్రీ గోవిందరాజ స్వామివారు, శ్రీ ఆండాళ్ అమ్మవారిని అలిపిరికి ఊరేగింపుగా తీసుకెళ్లి అక్కడ ఆస్థానం నిర్వహిస్తారు. ప్రత్యేక పూజల అనంతరం అలిపిరి నుండి రామనగర్ క్వార్టర్స్ లోని గీతా మందిరం, ఆర్ఎస్ మాడ వీధి లోని విఖనసాచార్యుల ఆలయం, చిన్నజీయర్ మఠం మీదుగా ఊరేగింపు తిరిగి ఆలయానికి చేరుకుంటుంది. రాత్రి 8 గంటలకు శ్రీ ఆండాళ్ అమ్మవారి సన్నిధిలో శాత్తుమొర నిర్వహిస్తారు.

## కురగొండ్లకు జన్మదిన శుభాకాంక్షలు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** వెంకటగిరి నియోజకవర్గ శాసన సభ్యులు కురగుండ్ల రామకృష్ణ ను సూళ్లూరుపేట నియోజకవర్గ రైతు విభాగం ఉపాధ్యక్షులు కె వి నాయుడు సన్మానించారు.భుదవారం ఎమ్మెల్యే కురగుండ్ల రామకృష్ణ జన్మదినం కావడంతో వెంకటగిరి లోని వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించి హృదయ పూర్వక మైన జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు.



## తెలుగుదేశంపార్టీతోనే కాసరం ప్రాంత అభివృద్ధి



**తొట్టమేడు మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి శాసన సభ్యులు గౌరవనీయులు లిబొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు తొట్టంబేడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావిళ్ల మునిరాజా నాయుడు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు ఆధ్వర్యంలో యూనిట్ ఇంచార్జ్ లెక్కలు మురళి నాయుడు యూనిటీ ఇన్చార్జి భాస్కర్ నాయుడు. పార్లమెంట్ బీసీ నాయకులు రాఘవులు. రత్నం నాయుడు, సుధీర్ అధ్యక్షతన కాసరం పంచాయతీలో రాంబట్లపల్లి గొట్టిపూడి ఎస్సీ మరియు ఎస్టీ కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో జరిగిన పనులు పాలసీలు గురించి ప్రజలకు వివరించి, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారం దిశగా కార్యక్రమం చేయడం జరిగింది.